PRGI NO: TGTEL/25/A2356

# మేకార్తి దినపత్రిక

ఆదివారం 02-11-2025 | పేజీలు : 5 | వెల రు : 4/- | సంపుటి : 1 సంచిక :57 | WWW.MEKARTHI DINAPATRIKA.COM

జర్నలిస్టులకు ఆహ్వానం
నూతనంగా ప్రారంభించిన
మేకార్తి దినపత్రిక పత్రికలో
అన్ని జిల్లాలలో స్టాఫర్లుగా,మండలాల్లో విలేకర్లుగా పనిచేయుటకు
జర్నలిస్టులు కావలెను
సంప్రదించాల్సిన నెంబర్స్
9014726022,6302041083

## భారత్‌లో మాకు ఆల్ టైమ్ రికార్డ్ రెవెన్యూ

భారత్‌లో ఆల్‌టైమ్ రికార్డు ఆదాయం నమోదు చేసిన యాపిల్

సెప్టెంబర్ త్రైమాసికంలో 102.5 బిలియన్ డాలర్ల రికార్డు రెవెన్యూ



టెక్ దిగ్గజం యాపిల్, సెప్టెంబర్‌తో ముగిసిన త్రైమాసికంలో అద్భుతమైన ఆర్థిక ఫలితాలను నమోదు చేసింది. మిగతా 2లో

## టాంజానియాలో వివాదాస్పదంగా ఎన్నికలు

టాంజానియాలోని అరుషాలో విధ్వంసం దృశ్యం

జనం నిరసనలు.. వీధుల్లోకి మిలటరీ



నైరోబి(కెన్యా): టాంజానియాలో ఎన్నికలు తీవ్ర ఉద్రిక్త పరిస్థితులకు దారి తీశాయి. గురువారం రెండో రోజు కూడా నిరసనలు కొనసాగాయి. వివిధ ఘటనల్లో ఇద్దరు చనిపోయినట్లు ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్ తెలిపింది. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన 1961 నుంచి అధికారంలో మిగతా 2లో

## చైనాపై 10 శాతం టారిఫ్ తగ్గింపు : ట్రంప్

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చైనాతో కీలక ఒప్పందం కుదుర్చుకున్నారు.

దక్షిణ కొరియాలోని బూసాన్‌లో చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్‌తో భేటీ అనంతరం, చైనాపై సుంకాలను 10 శాతం తగ్గిస్తున్నట్టు ప్రకటించారు.



బుసాన్ : అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చైనాతో కీలక ఒప్పందం కుదుర్చుకున్నారు.దక్షిణ కొరియాలోని బూసాన్‌లో చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్‌తో భేటీ అనంతరం, మిగతా 2లో

## 'చంద్రబాబును చూడండి, ఎంత చక్కగా పనిచేస్తున్నారో...



- ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైంది
- దేశవ్యాప్తంగా ప్రతి జిల్లాలోని పాఠశాల, కళాశాలలో ఐక్యత పాదయాత్రలు, వ్యాసరచన పోటీలు, క్రీడా పోటీలు, క్విజ్ పోటీలు పలు కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.
- అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరుపై ఎంపీ ఈటల ధ్వజమెత్తారు.

భారతదేశ తొలి ఉప ప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 జయంతి వేడుకల సందర్భంగా శామీర్ పేట్ లోని మల్కాజ్ గిరి ఎంపీ ఈటల రాజేందర్ నివాసంలో యూనిటీ మార్చ్ వాల్క్ ఫర్ యూనిటీ, వాల్క్ ఫర్ భారత్ వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు.అనంతరం నిర్వహించిన మీడియా సమావేశంలో ఎంపీ ఈటల రాజేందర్ ప్రసంగించారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ మిగతా 2లో

## అజారుద్దీన్‌కు కేబినెట్లో చోటు కల్పించవద్దనే

# కుట్రలు కనిపిస్తున్నాయి

హైదరాబాద్ బిడ్డ, క్రికెట్ దిగ్గజం అజారుద్దీన్‌కు మంత్రివర్గంలో చోటు దక్కకుండా కుట్రలు జరుగుతున్నాయని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క ఆరోపించారు.

మంత్రివర్గ విస్తరణకు అవకాశం ఇవ్వవద్దంటూ బీజేపీ నేతలు రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి సుదర్శన్ రెడ్డిని కలిసి ఫిర్యాదు చేయడాన్ని ఆయన ఖండించారు.

అజారుద్దీన్ ఎన్నో విజయాలు అందించారని ఆయన కొనియాడారు.

దేశానికి కీర్తి ప్రతిష్టలు తెచ్చిన క్రీడాకారుడిని మంత్రివర్గంలోకి తీసుకోవద్దని లేఖలు రాయడం దారుణమని భట్టివిక్రమార్క అన్నారు.

దేశ ఔన్నత్యాన్ని ప్రపంచ పటంలో నిలిపిన ఆయనను మంత్రివర్గంలోకి తీసుకుంటే అందరూ స్వాగతించాలని, కానీ ఆయనను వద్దంటూ లేఖలు రాయడమేమిటని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.

- అజారుద్దీన్ మన దేశ, రాష్ట్ర కీర్తిపతాకాలను రెపరెపలాడించిన వ్యక్తి
- అలాంటి వ్యక్తిని మంత్రివర్గంలోకి తీసుకోవద్దని లేఖలు రాయడమేంటి
- ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు సహకరించేందుకే బీజేపీ లేఖ రాసింది
- పత్తి పంటను షిఫ్ట్ చేయడంతో పత్తి పంటను కాపాడుకోగలిగం
- అది కేవలం ఆహారం గురించి మాత్రమే కాదు..



తుపాను నేపథ్యంలో.. సీఎం రేవంత్ రెడ్డి, యావత్ క్యాబినెట్ 48 గంటలు ముందుగా అందరినీ అలర్ట్ చేయడం, ప్రభుత్వ యంత్రాంగం అందుకు అనుగుణంగా స్పందించడంతో ప్రాణ నష్టాన్ని, భారీ ఆస్తి నష్టం నుంచి రాష్ట్రాన్ని కాపాడుకోగలిగామని ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం చెప్పుకొచ్చారు.

హైదరాబాద్ బిడ్డ, క్రికెట్ దిగ్గజం అజారుద్దీన్‌కు మంత్రివర్గంలో చోటు దక్కకుండా కుట్రలు జరుగుతున్నాయని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క ఆరోపించారు. మంత్రివర్గ విస్తరణకు అవకాశం ఇవ్వవద్దంటూ బీజేపీ నేతలు రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి సుదర్శన్ రెడ్డిని కలిసి ఫిర్యాదు మిగతా 2లో

## డిప్యూటీ సీఎం పదవిపై ఆశలేదు



- పీసీసీ చీఫ్ పెద్ద బాధ్యతే
- 42 శాతం బీసీ రిజర్వేషన్లకు కట్టుబడి ఉన్నాం
- మీడియా సమావేశంలో మహేశ్‌కుమార్‌గౌడ్

నిజామాబాద్ సిటీ: ఉప ముఖ్యమంత్రి పదవిపై తనకు అస్సలు ఆశ లేదని.. పీసీసీ చీఫ్‌గా చాలా సంతృప్తిగా ఉన్నానని మహేశ్ కుమార్‌గౌడ్ పేర్కొన్నారు. గురువారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ఆర్అండ్‌బీ అతిథిగృహంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ టీపీసీసీ చీఫ్ పదవి బరువు బాధ్యతలతో కూడుకున్న మిగతా 2లో

## ఎకరానికి రూ.10 వేల సాయం సరిపోదు..

# రూ.50 వేలు ఇవ్వాలి

### అదే నా డిమాండ్ - కవిత


అధికారులు ఏం చేస్తున్నారు..?

తుఫాన్ కారణంగా నష్టపోయిన రైతులకు ప్రభుత్వం రూ.10వేల పరిహారం ఇస్తే సరిపోదని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత అన్నారు.



తుఫాన్ కారణంగా నష్టపోయిన రైతులకు ప్రభుత్వం రూ.10వేల పరిహారం ఇస్తే సరిపోదని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత అన్నారు. మిగతా 2లో

## ఏ శాఖ ఇచ్చినా నిబద్ధతతో పనిచేస్తా...



మంత్రిగా మహమ్మద్ అజారుద్దీన్ ప్రమాణం.. శుభాకాంక్షలు తెలిపిన గవర్నర్, సీఎం

- కిషన్ రెడ్డి తనపై ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారన్న అజారుద్దీన్
- తనకు ఎవరి సర్టిఫికెట్ అవసరం లేదని వ్యాఖ్య
- కిషన్ రెడ్డికి అవగాహన లేకుండా తనపై విమర్శలు చేస్తున్నారన్న అజారుద్దీన్

కాంగ్రెస్ సీనియర్ నేత, భారత జట్టు మాజీ కెప్టెన్ మహమ్మద్ అజారుద్దీన్ మిగతా 2లో

## సీఎం రేవంత్‌రెడ్డి దేశ గౌరవాన్ని దెబ్బతీశారు: బండి సంజయ్



జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచారం సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను కేంద్రమంత్రి బండి సంజయ్ ఖండించారు. పాక్ దాడి చేసినా భారత్ స్పందించలేదని చెప్పి దేశ గౌవరాన్ని సీఎం దెబ్బతీశారని అన్నారు. "సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలు మన సైనికుల ధైర్యసాహసాలకే అవమానం. అపరేషన్ సిందూర్ ప్రపంచవ్యాప్తంగా ప్రశంసలు పొందుతోంది. ఈ ఆపరేషన్.. ఉగ్రవాదంపై ప్రధాని మోదీ తీసుకుంటున్న కఠిన చర్యలకు ప్రతీక. దేశ ప్రజలకు, సైనికులకు సీఎం బేషరతుగా క్షమాపణలు చెప్పాలి"అని బండి సంజయ్ డిమాండ్ చేశారు.

## సర్దార్ స్ఫూర్తితోనే మోడీ ముందడుగు



- ఏడాది పాటుగా సర్దార్ వల్లభాయ్ పటేల్ ఉత్సవాలు జరుపుతామని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తెలిపారు.
- పటేల్ రాజకీయ నేత కాదు రైతాంగ ఉద్యమ నేత అని చెప్పుకొచ్చారు.
- సర్దార్ పటేల్ అంటే కాంగ్రెస్ పార్టీకి నొప్పి అని.. పీవీ నరసింహారావు అంటే కాంగ్రెస్‌కు నచ్చదంటూ వ్యాఖ్యలు చేశారు. మిగతా 2లో

## జూబ్లీహిల్స్ ఉపఎన్నిక కోసమే

# మంత్రివర్గంలోకి అజారుద్దీన

- కాంగ్రెస్ ప్రభుత్వంపై కేటీఆర్ మరోసారి ట్విట్టర్ దాడి
- జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్‌ను ఓడించాలని ప్రజలకు పిలుపు
- ఉపఎన్నికల కోసమే కాంగ్రెస్ ఆపదమొక్కులు మొక్కుతోందని విమర్శ
- జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక కోసమే మాజీ క్రికెటర్ అజారుద్దీన్‌ను మంత్రివర్గంలోకి తీసుకుంటున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు.
- ప్రభుత్వంలోకి వచ్చిన రెండేళ్ల తర్వాత కాంగ్రెస్ పార్టీఎట్టకేలకు క్షేత్రస్థాయి వాస్తవాలను గ్రహిస్తున్నట్లు కనిపిస్తున్నదని చెప్పారు.
- అందుకే పూర్తిగా దిగజారిన పార్టీ పరువును కాపాడుకోవడానికి అడ్డగోలు ప్రయత్నాలు చేస్తున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు.
- జూబ్లీహిల్స్ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ ఆపద మొక్కులు మొక్కుతున్నదని ధ్వజమెత్తారు.
- జూబ్లీహిల్స్ ఎన్నికల కోసం సినీ కార్మికులకు అడ్డగోలు వాగ్దానాలు చేయడం, మాజీ క్రికెటర్ అజారుద్దీన్‌ను కేబినెట్‌లోకి తీసుకోవడం, మంత్రులు గతంలో ఎన్నడూ లేని విధంగా హైదరాబాద్ వీధుల్లో హడావుడిగా తిరగడం వంటివి ఆ పార్టీ తీవ్ర ఒత్తిడిలో ఉందనడానికి నిదర్శనమని చెప్పారు.

- జూబ్లీహిల్స్‌లో ఓడిస్తేనే గ్యారెంటీలు అమలవుతాయి
- దొంగ ఓట్లతో గెలవాలని చూస్తున్నారు: కేటీఆర్
- మున్నూరు కాపు ఆత్మీయ సమ్మేళనంలో కేటీఆర్

హైదరాబాద్: జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక కోసమే మాజీ క్రికెటర్ అజారుద్దీన్‌ను మంత్రివర్గంలోకి తీసుకుంటున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. ప్రభుత్వంలోకి వచ్చిన రెండేళ్ల తర్వాత కాంగ్రెస్ పార్టీఎట్టకేలకు మిగతా 2లో

జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ డిపాజిట్ కోల్పోతేనే అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ఆరు గ్యారంటీలు, 420 హామీలను అమలు చేస్తుందన్నారు. అందుకే కాంగ్రెస్, దాని నాయకత్వానికి గుణపాఠం చెప్పడానికి జూబ్లీహిల్స్ ఉపఎన్నిక సరైన వేదిక అని చెప్పారు. ఈమేరకు కేటీఆర్ ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరోసారి తీవ్ర విమర్శలు చేశారు.



## జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్‌కు ఓటమి భయం



- బ్లీహిల్స్‌లో వెనుకపడిపోయిన కాంగ్రెస్.. బీఆర్ఎస్‌ను ఎలాగైనా నిలువరించడానికి ఆపసోపాలు పడుతున్నది.
- ఖబరస్తాన్‌కు భూకేటాయింపు బెడిసి కొట్టడంతో.. ముస్లిం మైనార్టీలను తమ వైపు తిప్పుకునేందుకు మాజీ క్రికెటర్ అజారుద్దీన్‌కు మంత్రి పదవి కట్టబెడుతున్నది.

హైదరాబాద్: జూబ్లీహిల్స్‌లో వెనుకపడిపోయిన కాంగ్రెస్.. బీఆర్ఎస్‌ను ఎలాగైనా నిలువరించడానికి ఆపసోపాలు పడుతున్నది. ఖబరస్తాన్‌కు భూకేటాయింపు బెడిసి కొట్టడంతో.. మిగతా 2లో

## భారత్‌లో మాకు ఆల్ టైమ్ రికార్డ్ రెవెన్యూ

ముఖ్యంగా భారత్ వంటి అభివృద్ధి చెందుతున్న మార్కెట్లలో రికార్డు స్థాయిలో ఆదాయం సాధించినట్లు కంపెనీ సీఈఓ టిమ్ కుక్ వెల్లడించారు. ఐఫోన్ల అమ్మకాలు భారీగా పెరగడంతో ఇండియాలో తమకు ఆల్ టైమ్ రెవెన్యూ రికార్డ్ నమోదైందని ఆయన స్పష్టం చేశారు.కంపెనీ ఆర్థిక ఫలితాలను విడుదల చేసిన అనంతరం టిమ్ కుక్ విశ్లేషకులతో మాట్లాడారు. "భారత్, యూఏఈ వంటి వర్ధమాన మార్కెట్లలో కొత్త స్టోర్లను ప్రారంభించాం. మా అత్యుత్తమ ఉత్పత్తులతో ఈ ఏడాది అత్యంత రద్దీ సీజన్‌కు సిద్ధమవుతున్నాం" అని ఆయన తెలిపారు. అమెరికా, కెనడా, పశ్చిమ యూరప్, జపాన్, కొరియా వంటి డజన్ల కొద్దీ దేశాల్లో కూడా రికార్డు స్థాయి అమ్మకాలు నమోదైనట్లు టిమ్ కుక్ వెల్లడించారు. ఈ త్రైమాసికంలో ఐఫోన్ల ద్వారా ప్రపంచవ్యాప్తంగా 49 బిలియన్ డాలర్ల ఆదాయం వచ్చిందని, ఇది గత ఏడాదితో పోలిస్తే 6 శాతం అధికమని కంపెనీ పేర్కొంది. యాపిల్ సీఎఫ్ఓ కెవాన్ పరేఖ్ మాట్లాడుతూ... "భారత్‌లో ఆల్ టైమ్ రికార్డ్ నమోదు చేశాం. లాటిన్ అమెరికా, మధ్యప్రాచ్యం, దక్షిణాసియా వంటి అనేక అభివృద్ధి చెందుతున్న మార్కెట్లలో సెప్టెంబర్ త్రైమాసికంలో రికార్డులు సృష్టించాం" అని వివరించారు. 2025 ఆర్థిక సంవత్సరం నాలుగో త్రైమాసికంలో (సెప్టెంబర్ 27తో ముగిసిన) యాపిల్ మొత్తం 102.5 బిలియన్ డాలర్ల ఆదాయాన్ని ఆర్జించింది. ఇది గత ఏడాదితో పోలిస్తే 8 శాతం ఎక్కువ. ఈ ఆర్థిక సంవత్సరంలో మొత్తం ఆదాయం 416 బిలియన్ డాలర్లకు చేరుకుందని పరేఖ్ తెలిపారు.కొత్తగా విడుదలైన ఐఫోన్ 17, ఐఫోన్ 17 ప్రో, ప్రో మాక్స్, ఐఫోన్ ఎయిర్ లైనప్‌తో పాటు ఎయిర్‌పాడ్స్ ప్రో 3, యాపిల్ వాచ్ సిరీస్ అమ్మకాల వల్లే ఈ వృద్ధి సాధ్యమైందని కంపెనీ తెలిపింది. ఈ నేపథ్యంలో తమ వాటాదారులకు ప్రతి షేరుకు 0.26 డాలర్ల చొప్పున డివిడెండ్ చెల్లించనున్నట్లు యాపిల్ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ ప్రకటించింది. ఈ డివిడెండ్ నవంబర్ 13న వాటాదారులకు అందనుంది.

## టాంజానియాలో వివాదాస్పదంగా ఎన్నికలు

ఉన్న చమా చా మపిందుజి(సీసీఎం) మరోసారి అధికారంలోకి రావాలని కోరుకుంటోంది. ప్రధాన ప్రతిపక్ష పార్టీలకు చెందిన ఇద్దరు నేతల్ని ఎన్నికల్లో పాల్గొనకుండా నిషేధం విధించింది. ఎన్నికల సంస్కరణలకు పిలుపునిచ్చిన ప్రధాన ప్రతిపక్ష నేత టుండు లిస్సును దేశద్రోహం నేరం కింద జైలులో పెట్టారు. రెండో అతిపెద్ద ప్రతిపక్ష పార్టీ అభ్యర్థి లుహా ఎంపినాను సైతం అనర్హుడిగా ప్రకటించారు. దీంతో, ప్రస్తుత అధ్యక్షురాలు సమియా సులుహు హసన్‌తో ఎన్నికల బరిలో చిన్నాచితకా పార్టీలకు చెందిన 16 మంది పోటీ పడ్డారు. వీరెవరూ ప్రచారం కూడా చేయలేదు. బుధవారం పోలింగ్ జరిగింది. జనం స్పందన అంతంతమాత్రంగానే ఉంది. నిరసన కారులు ఒక బస్సుకు, గ్యాస్ స్టేషన్‌కు నిప్పంటించారు. పలు చోట్ల పోలీస్‌స్టేషన్లపై దాడులకు దిగారు. పోలింగ్ స్టేషన్లను ధ్వంసం చేశారు. ఘర్షణల్లో ఒక పౌరుడు, ఒక పోలీసు అధికారి చనిపోయారు. దీంతో, ప్రభుత్వం బుధవారం సాయంత్రం వాణిజ్య రాజధాని దారెస్సలామ్‌లో కర్ఫ్యూ విధించింది. అయినప్పటికీ రాత్రి నిరసన ప్రదర్శనలు కొనసాగాయి. ఉద్యోగులను ఇళ్ల నుంచే విధులు నిర్వహించాలని ప్రభుత్వం కోరింది. అత్యవసరం కాని సిబ్బంది బయటకు రావద్దని సూచించింది. రహదారులపై ఆర్మీ అడ్డంకులను ఏర్పాటు చేసింది. సరైన పర్మిషన్లు లేని వారిని ఇళ్లకు పంపించి వేసింది. ప్రధాన ఎయిర్‌పోర్టుకు చేరుకునేందుకు నిరసనకారులు చేసిన ప్రయత్నాలను సైన్యం నిలువరించింది. కెన్యా సరిహద్దులకు సమీపంలో ఉన్న మంగాంగా పట్టణంలో నిరసనలు పెద్ద ఎత్తున జరిగాయి. వీరిని చెదరగొట్టేందుకు పోలీసులు జరిపిన లాఠీచార్జిలో పలువురు గాయపడ్డారు. వ్యాపార సంస్థలు పనిచేయలేదు. గురువారం వెలువడిన మొట్టమొదటి ఫలితాల్లో 272 నియోజకవర్గాలకు గాను 8 చోట్ల 96.99 శాతం ఓట్లు అధ్యక్షుడు హసన్‌కే పడినట్లు ఎన్నికల కమిషన్ ప్రకటించింది. ఈ ఫలితాలపై యూరోపియన్ పార్లమెంట్ తీవ్రంగా స్పందించింది. 'టాంజానియాలో ఎన్నికలు స్వేచ్ఛగా జరగలేదు. నిష్పాక్షికమూ కాదు'అంటూ వ్యాఖ్యానించింది. ప్రజాస్వామ్యం, పౌరుల హక్కుల కోసం గట్టిగా నిలిచి పోరాడాలని ప్రజాస్వామ్య శక్తులకు పిలుపునిచ్చింది.

## చైనాపై 10 శాతం టారిఫ్ తగ్గింపు : ట్రంప్

చైనాపై సుంకాలను 10 శాతం తగ్గిస్తున్నట్టు ప్రకటించారు.వాణిజ్యం, అరుదైన ఖనిజాల ఎగుమతి సహా ముఖ్యమైన అంశాలపై ఇరు దేశాల మధ్య ఒక అవగాహన కుదిరిందని, దీంతో చైనాపై టారిఫ్‌ను 57 శాతం నుంచి 47 శాతానికి తగ్గిస్తున్నట్టు ట్రంప్ చెప్పారు. అలాగే అరుదైన ఖనిజాల విషయంలో చైనాతో నెలకొన్న సమస్యను పరిష్కరించినట్టు ఆయన అన్నారు.

## 'చంద్రబాబును చూడండి, ఎంత చక్కగా పనిచేస్తున్నారో...

జయంతి సందర్భంగా భారతదేశంలోని అన్ని జిల్లాల్లో మేరా యువ భారత్ అనే కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. దేశవ్యాప్తంగా ప్రతి జిల్లాలోని పాఠశాల, కళాశాలలో ఐక్యత పాదయాత్రలు, వ్యాసరచన పోటీలు, క్రీడా పోటీలు, క్విజ్ పోటీలు పలు కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరుపై ఎంపీ ఈటల ధ్వజమెత్తారు. ముందే హెచ్చరికలు జారీ చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోకుండా మొంథా తుఫాన్ భారీన పడి రాష్ట్రానికి తీవ్ర నష్టం వాటిల్లేలా చేసిందన్నారు.మొంథా తుఫాన్ బాధితులను పరామర్శిస్తూ వారిని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. అటు ఫీజు రియంబర్స్ మెంట్ బకాయిలు అందక విద్యాసంస్థలను ఇబ్బందులపాలు చేస్తుందని, ఫీజు రియంబర్స్ మెంట్ అందక విద్యార్థులు సైతం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. గ్రామ పంచాయతీలలో అప్పటి సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు చేసిన పనుల బకాయిలు రాకా వారిని అప్పులపాలు చేసిందన్నారు. అప్పటి సీఎం కేసీఆర్ చేసిన తప్పే ఇప్పటి సీఎం రేవంత్ రెడ్డి చేస్తున్నారన్నారు. త్వరలో ప్రజలు కేసీఆర్ కు బుద్ధి చెప్పినట్లే, రేవంత్ రెడ్డి కి కూడా చెప్తారన్నారు. నాయకులకు జూబ్లిహిల్స్ ఉప ఎన్నిక మీద ఉన్న శ్రద్ధ రాష్ట్ర అభివృద్ధి పై లేదన్నారు.

## డిప్యూటీ సీఎం పదవిపై ఆశలేదు

చాలా పెద్దదన్నారు. వచ్చే ఎన్నికల్లో సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ 100 అసెంబ్లీ సీట్లు గెలుస్తుందని మహేశ్‌గౌడ్ ధీమా వ్యక్తం చేశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు ప్రభుత్వం కట్టుబడి ఉందని పునరుద్ఘాటించారు. మాజీ ఎంపీ అజహరుద్దీన్‌ను కేబినెట్‌లోకి తీసుకోకుండా బీజేపీ అడ్డుపడుతోందని ఆయన మండిపడ్డారు. ఏది ఏమైనప్పటికీ కచ్చితంగా మంత్రివర్గంలోకి తీసుకొని తీరుతామని స్పష్టం చేశారు.డిసెంబర్‌లో జరగబోయే మంత్రివర్గ విస్తరణలో మరో రెండు మంత్రి పదవులను భర్తీ చేయనున్నట్లు మహేశ్‌గౌడ్ తెలిపారు. సమావేశంలో కాంగ్రెస్ నాయకులు కె నగేశ్ రెడ్డి, అరికెల నర్సారెడ్డి, రాజమహేందర్, జావేద్ అక్రం తదితరులు పాల్గొన్నారు.

## సర్దార్ స్ఫూర్తితోనే మోడీ ముందడుగు

ఏడాది పాటుగా సర్దార్ వల్లభాయ్ పటేల్ ఉత్సవాలు జరుపుతామని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. మీడియాతో మాట్లాడుతూ.. పటేల్ రాజకీయ నేత కాదు రైతాంగ ఉద్యమ నేత అని చెప్పుకొచ్చారు. సర్దార్ పటేల్ అంటే కాంగ్రెస్ పార్టికి నొప్పి అని.. పీవీ నరసింహారావు అంటే కాంగ్రెస్‌కు నచ్చదంటూ వ్యాఖ్యలు చేశారు. కేవలం నెహ్రూ కుటుంబమే కాంగ్రెస్‌కు నచ్చుతుందన్నారు. కాంగ్రెస్‌కు దేశమంటే నెహ్రూ, నెహ్రూ అంటే దేశమని.. నెహ్రూ తప్ప కాంగ్రెస్‌కు ఎవ్వరూ అవసరం లేదని విమర్శలు గుప్పించారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను ద్రోహం చేసిన చరిత్ర కాంగ్రెస్‌ది అంటూ విరుచుకుపడ్డారు. పటేల్‌ను వెన్నుపోటు పొడిచిన చరిత్ర కాంగ్రెస్ ది అంటూ ఆరోపించారు. పటేల్‌ను తెలంగాణ బిడ్డలు ఎవరూ మర్చిపోరని.. సర్దార్ చేసిన త్యాగమే తెలంగాణ అని చెప్పుకొచ్చారు.

## జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్‌కు ఓటమి భయం

ముస్లిం మైనార్టీలను తమ వైపు తిప్పుకునేందుకు మాజీ క్రికెటర్ అజారుద్దీన్‌కు మంత్రి పదవి కట్టబెడుతున్నది. నియోజకవర్గంలో దివంగత ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ చేసిన అభివృద్ధి పనులతో బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీతకు జూబ్లీహిల్స్ ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. సానుభూతితోపాటు, కేటీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటికీ వెళ్లి ప్రచారం నిర్వహిస్తుండటంతో ఉపఎన్నికలో సునీత గెలుపు ఖాయమనే వాదన వినిపిస్తున్నది.ఇక ప్రచారానికి వెళ్లిన కాంగ్రెస్ మంత్రులు, నాయకులను ప్రజలు ఎక్కడికక్కడ నిలదీస్తున్నారు. రెండేండ్లలో తమకు ఏమి చేశారంటూ ప్రశ్నిస్తున్నారు. దీంతో ఏం చేయాలో దిక్కుతోచని స్థితిలో ఉన్న అధికార పార్టీ నాయకులు బెదిరింపులకు పాల్పడుతున్నారు. కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ కుటుంబ అరాచకాలకు అడ్డూఅదుపూ లేకుండా పోతున్నది. గల్లీలు దాటనీయం, ఇండ్లలో ఉండనీయబోమంటూ నవీన్‌యాదవ్ హెచ్చరించిన కొద్ది గంటలకే ఆయన తమ్ముడు వెంకట్‌యాదవ్ కూడా బెదిరింపులకు దిగారు. వెంగళరావునగర్ పరిధిలోని వికాస్‌పూర్‌లో ప్రచారం చేస్తూ రోడ్డు పక్కన నిల్చున్న ఖమ్మం జిల్లాకు చెందిన ఎమ్మెల్సీ తాతా మధు అనుచరులపై గూండాగిరీ చేశారు. 'ఎవర్రా మీరు ఇక్కడ నిలబడ్డరు? ఎక్కడి నుంచో వచ్చిన %#%కొడుకులు ఇక్కడ ప్రచారం చేస్తార్రా? రేపటి నుంచి ఒక్కడు కూడా ఇక్కడ కనపడొద్దు. కనిపిస్తే చంపేస్తాం %#% కొడుకుల్లారా.బీఆర్ఎస్ తరఫున ప్రచారం చేస్తే ఒక్కొక్కడ్ని ఏసేస్తం' అంటూ కాంగ్రెస్ అభ్యర్థి నవీన్‌యాదవ్ తమ్ముడు వెంకట్‌యాదవ్ ఊగిపోయారు.

## ఇందిరా గాంధీ అంటే ఎమర్జెన్సీ కాదు..

ఇందిరా గాంధీ అంటే కేవలం ఎమర్జెన్సీ కాదు.. అభివృద్ధి, దూరదృష్టి, దౌత్య నాయకత్వానికి ప్రతీకగా తన పాలనలో చూపారని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కీలక వ్యాఖ్యలు చేశారు. మాజీ ప్రధాని ఇందిరా గాంధీ వర్ధంతి సందర్భంగా రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ శుక్రవారం సచివాలయంలో తన ఛాంబర్‌లో ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. గరీబీ హటావో నినాదంతో సామాజిక న్యాయ పోరాటానికి చిహ్నమైన నాయకురాలని అన్నారు. 20 సూత్రాల కార్యక్రమంతో గ్రామీణ పేదరిక నిర్మూలనకు మార్గదర్శకులని అభివర్ణించారు. మహిళా సాధికారత, తాగునీరు, ఆరోగ్యం, చిన్నారుల పోషణ, ఎస్సీ, ఎస్టీ న్యాయం, అన్నీ ఇందిరమ్మ దృష్టిలో భాగమనీ పేర్కొన్నారు. దేశానికి ఆహార భద్రత కల్పించి, ఆత్మనిర్భర భారత్‌కు పునాది వేసిన దార్శనికురాలు అని కొనియాడారు. శ్వేత విప్లవంతో పాల ఉత్పత్తిలో భారత్‌కి కొత్త దిశ చూపిన విజనరీ నాయకురాలు అని అన్నారు. అప్పటి వరకు ధనవంతులకే పరిమితమైన బ్యాంకులను జాతీయం చేసి పేద రైతు తలుపు తట్టిన నేత అని అన్నారు.

## అజారుద్దీన్‌కు కేబినెట్లో చోటు కల్పించవద్దనే కుట్రలు కనిపిస్తున్నాయి

చేయడాన్ని ఆయన ఖండించారు. అజారుద్దీన్ ఎన్నో విజయాలు అందించారని ఆయన కొనియాడారు.దేశానికి కీర్తి ప్రతిష్ఠలు తెచ్చిన క్రీడాకారుడిని మంత్రివర్గంలోకి తీసుకోవద్దని లేఖలు రాయడం దారుణమని భట్టివిక్రమార్క అన్నారు. దేశ ఔన్నత్యాన్ని ప్రపంచ పటంలో నిలిపిన ఆయనను మంత్రివర్గంలోకి తీసుకుంటే అందరూ స్వాగతించాలని, కానీ ఆయనను వద్దంటూ లేఖలు రాయడమేమిటని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపు కోసమే బీజేపీ నేతలు ఈ లేఖ రాశారని ఆయన ఆరోపించారు. గత లోక్ సభ ఎన్నికల్లో బీజేపీకి బీఆర్ఎస్ సహకరించిందని అన్నారు. ఇప్పుడు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బీజేపీ గెలవలేదని తెలిసే బలహీన వ్యక్తిని నిలబెట్టిందని, అదే సమయంలో అజారుద్దీన్‌ను మంత్రివర్గంలోకి తీసుకోకుండా గవర్నర్‌పై ఒత్తిడి తెస్తున్నట్లు తెలుస్తోందని ఆయన అన్నారు.ఈసీకి బీజేపీ ఫిర్యాదు చేయడంపై టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ సైతం స్పందించారు. మైనారిటీలకు మంత్రివర్గంలో అవకాశం ఇస్తే అడ్డుకునేలా బీజేపీ విషం చిమ్ముతోందని ఆయన మండిపడ్డారు. గొప్ప క్రీడాకారుడిని మంత్రివర్గంలోకి తీసుకుంటే అడ్డుకునే ప్రయత్నాలు ఏమిటని ఆయన ప్రశ్నించారు. ఉప ఎన్నికల వేళ అజారుద్దీన్‌ను మంత్రివర్గంలోకి ఎలా తీసుకుంటారని బీజేపీ ప్రశ్నించడం విడ్డూరంగా ఉందని ఆయన అన్నారు.మొంథా తుపాను కారణంగా తెలంగాణలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసాయి. దీంతో అనేక ప్రాంతాల్లో వరదలు సంభవించడంతో జన జీవనం అస్తవ్యస్తం గా మారిపోయింది.తుఫాను నేపథ్యంలో సహాయ, పునరావాస చర్యల్లో భాగంగా జిల్లా కలెక్టర్లు **SDRF, PR** 27 నిధులు వాడుకొని, తదుపరి 30 రోజుల్లో **RATIFY** చేసుకోవాలని, నిధులకు సంబంధించి ఎటువంటి ఇబ్బంది లేదని కలెక్టర్లకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆదేశించారు. తుపాను నేపథ్యంలో.. సీఎం రేవంత్ రెడ్డి, యావత్ క్యాబినెట్ 48 గంటలు ముందుగా అందరినీ అలర్ట్ చేయడం, ప్రభుత్వ యంత్రాంగం అందుకు అనుగుణంగా స్పందించడంతో ప్రాణ నష్టాన్ని, భారీ ఆస్తి నష్టం నుంచి రాష్ట్రాన్ని కాపాడుకోగలిగామని ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం చెప్పుకొచ్చారు. అలాగే రాబోయే 24 గంటలు కలెక్టర్లు ఇతర అధికారులు సైక్లోన్, మాన్యువల్ దగ్గర పెట్టుకొని సహాయ, పునరావాస చర్యలు చేపట్టాలని డిప్యూటీ సీఎం వివరించారు.ఈ భీకర తుపాను కృష్ణాజిల్లా నుంచి నల్లగొండ, ఖమ్మం జిల్లా మీదుగా వెళ్లడంతో ఉత్తర తెలంగాణలో ఇబ్బందికర పరిస్థితులు ఏర్పడ్డాయని డిప్యూటీ సీఎం తెలిపారు. అధికారులు అప్రమత్తమై పత్తి తడవకుండా టార్పాలిన్లు కప్పడం, గోదాముల్లోకి పత్తి పంటను షిఫ్ట్ చేయడంతో పత్తి పంటను కాపాడుకోగలిగం అన్నారు. తుపాను నేపథ్యంలో ఉత్తర, దక్షిణ సీఎండీలు మొదలుకొని విద్యుత్ శాఖలు సహాయ చర్యల్లో నిమగ్నమయ్యాయని డిప్యూటీ సీఎం తెలిపారు. భారీ తుఫాను వచ్చినప్పటికీ ఎక్కడ విద్యుత్ సమస్య తలెత్తకుండా మొబైల్ వ్యాన్లు పెట్టుకొని సిబ్బంది ఎప్పటికప్పుడు మరమ్మతులు చేసుకుంటూ ముందుకు వెళ్లారని డిప్యూటీ సీఎం వివరించారు.తుఫాను నేపథ్యంలో రెండు డిస్కాంల పరిధిలో 11. 33/11 కెవి సబ్ స్టేషన్లు దెబ్బతినగా ఏడు సబ్ స్టేషన్ లను తిరిగి పునరుద్ధరించారని గుర్తు చేశారు. అలాగే మిగిలిన వాటిని కూడా కొద్ది గంటల్లో పునరుద్ధరిస్తారని భట్టి వివరించారు. 101. 33 కెవి లైన్లు దెబ్బతినగా అందులో 96 లైన్లను ఇప్పటికే పునరుద్ధరించారని.. మిగిలిన 5 లైన్లను పునరుద్ధరిస్తారని తెలిపారు. 11 కెవి లైన్లు 237 డామేజ్ కాగా ఇప్పటికే 227 లైన్లను పునరుద్ధరించారని వివరించారు. డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్ఫార్మర్ లు 171 దెబ్బతినగా 49 ప్రాంతాల్లో పునరుద్ధరించారని, మరో 122 ట్రాన్స్ఫార్మర్లను కొద్ది గంటల్లో పునరుద్ధరిస్తారని డిప్యూటీ సీఎం వివరించారు. 638 విద్యుత్ స్తంభాలు దెబ్బతినగా 304 విద్యుత్ స్తంభాలను పునరుద్ధరించారని, మరో 334 స్తంభాలను కొద్ది గంటల్లో పునరుద్ధరిస్తారని డిప్యూటీ సీఎం తెలిపారు.హైదరాబాద్ మహానగరం గ్లోబల్ కేపేబిలిటీ సెంటర్ల (జీసీసీ)కు రాజధానిగా నిలుస్తోందని, దీనికి నిదర్శనమే అంతర్జాతీయ ఫుడ్ దిగ్గజం మెక్‌డొనాల్డ్స్ తమ గ్లోబల్ ఆఫీస్‌ను ఇక్కడ ఏర్పాటు చేయడమని తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. తెలంగాణ ప్రతిభపై విశ్వాసం, ప్రభుత్వ పాలనపై నమ్మకంతోనే ఇలాంటి సంస్థలు తరలివస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. బుధవారం హైటెక్ సిటీలో 1.56 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఏర్పాటు చేసిన మెక్‌డొనాల్డ్స్ గ్లోబల్ ఆఫీస్‌ను ఐటీ, పరిశ్రమలశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుతో కలిసి ఆయన ప్రారంభించారు. అమెరికా వెలుపల మెక్‌డొనాల్డ్స్ సంస్థ ఏర్పాటు చేసిన అతిపెద్ద కార్యాలయం ఇదే కావడం విశేషం.ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. మాజీ ప్రధానులు నెహ్రూ, పీవీ నరసింహారావు, మన్మోహన్ సింగ్ వంటి నేతల దూరదృష్టితో చేపట్టిన సంస్కరణల ఫలితంగానే హైదరాబాద్ అంతర్జాతీయ నగరంగా ఎదిగిందని గుర్తుచేశారు. ఒకప్పుడు మినార్లు, సరస్సులతో చారిత్రక నగరంగా ఉన్న హైదరాబాద్.. ఇప్పుడు డేటా, డిజైన్ రంగాల్లో గ్లోబల్ హబ్‌గా మారిందన్నారు.పరిశ్రమల ఏర్పాటుకు తెలంగాణలో అత్యంత అనువైన వాతావరణం ఉందని ఐటీ మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. ప్రభుత్వం కల్పిస్తున్న మౌలిక సదుపాయాలు, అందుబాటులో ఉన్న నైపుణ్యం కలిగిన మానవ వనరుల వల్లే అంతర్జాతీయ సంస్థలు హైదరాబాద్ వైపు చూస్తున్నాయన్నారు. కేవలం టెక్నాలజీ కంపెనీలే కాకుండా, అన్ని రంగాలకు చెందిన సంస్థలు తమ కార్యాలయాలు ఏర్పాటు చేసేందుకు ముందుకు వస్తున్నాయని వివరించారు.

## జూబ్లీహిల్స్ ఉపఎన్నిక కోసమే మంత్రివర్గంలోకి అజారుద్దీన్

క్షేత్రస్థాయి వాస్తవాలను గ్రహిస్తున్నట్లు కనిపిస్తున్నదని చెప్పారు. అందుకే పూర్తిగా దిగజారిన పార్టీ పరువును కాపాడుకోవడానికి అడ్డగోలు ప్రయత్నాలు చేస్తున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ ఆపద మొక్కులు మొక్కుతున్నదని ధ్వజమెత్తారు.జూబ్లీహిల్స్ ఎన్నికల కోసం సినీ కార్మికులకు అడ్డగోలు వాగ్దానాలు చేయడం, మాజీ క్రికెటర్ అజారుద్దీన్‌ను కేబినెట్‌లోకి తీసుకోవడం, మంత్రులు గతంలో ఎన్నడూ లేని విధంగా హైదరాబాద్ వీధుల్లో హడావుడిగా తిరగడం వంటివి ఆ పార్టీ తీవ్ర ఒత్తిడిలో ఉందనడానికి నిదర్శనమని చెప్పారు. జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ డిపాజిట్ కోల్పోతేనే అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ఆరు గ్యారంటీలు, 420 హామీలను అమలు చేస్తుందన్నారు. అందుకే కాంగ్రెస్, దాని నాయకత్వానికి గుణపాఠం చెప్పడానికి జూబ్లీహిల్స్ ఉపఎన్నిక సరైన వేదిక అని చెప్పారు. ఈమేరకు కేటీఆర్ ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరోసారి తీవ్ర విమర్శలు చేశారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో కాంగ్రెస్ పార్టీని ఓడించడం ద్వారానే, 2023 అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను ప్రభుత్వం అమలు చేస్తుందని ఆయన అన్నారు. ఈ మేరకు ఆయన వరుస ట్వీట్లు చేశారు.జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ పార్టీకి డిపాజిట్ కూడా దక్కకుండా చిత్తుగా ఓడించాలని కేటీఆర్ ప్రజలకు పిలుపునిచ్చారు. అలాంటి ఓటమి రుచి చూస్తేనే అధికార పార్టీకి భయం పట్టుకుంటుందని, అప్పుడే పెండింగ్‌లో ఉన్న హామీల అమలుపై దృష్టి పెడుతుందని ఆయన తన పోస్టులో పేర్కొన్నారు. అధికారంలోకి వచ్చిన రెండేళ్ల తర్వాత కాంగ్రెస్ పార్టీకి క్షేత్రస్థాయి వాస్తవాలు అర్థమవుతున్నాయని ఆయన ఎద్దేవా చేశారు.ప్రస్తుతం జూబ్లీహిల్స్ ఉపఎన్నిక నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ 'ఆపదమొక్కులు' మొక్కుతోందని కేటీఆర్ విమర్శించారు. పార్టీ పరువు కాపాడుకోవడం కోసమే రకరకాల ప్రయత్నాలు చేస్తోందన్నారు. ఇందులో భాగంగానే సినీ కార్మికులకు కొత్త వాగ్దానాలు చేయడం, మాజీ క్రికెటర్ అజారుద్దీన్‌ను కేబినెట్‌లోకి తీసుకోనుండడం, మంత్రులు గతంలో ఎన్నడూ లేనంత హడావుడిగా హైదరాబాద్ వీధుల్లో తిరగడం వంటివి చేస్తున్నారని ఆరోపించారు. ఇవన్నీ కాంగ్రెస్ తీవ్ర ఒత్తిడిలో ఉందనడానికి నిదర్శనమని కేటీఆర్ తెలిపారు.ఈ ఉపఎన్నికలో ప్రజలు కాంగ్రెస్‌కు గట్టిగా బుద్ధి చెబితేనే, రాష్ట్రవ్యాప్తంగా ఇచ్చిన హామీలు నెరవేర్చే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ దొంగ ఓట్లు నమోదు చేయించినట్లు తెలిసిందని, ప్రజలు ఎలాగూ ఓటు వేయరని తెలిసి, దొంగ ఓట్లతో గెలవాలని చూస్తోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు విమర్శించారు. ఈ నియోజకవర్గంలో 13 వేల దొంగ ఓట్లు సృష్టించారని, ప్రజలు అప్రమత్తంగా లేకపోతే కాంగ్రెస్‌కు చెందిన వారు ఎవరో ఒకరు ఓటు వేస్తారని అనుమానం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అభ్యర్థి సోదరుడికే మూడు ఓట్లు ఉన్న విషయాన్ని కేటీఆర్ గుర్తు చేశారు. తెలంగాణ భవన్‌లో బుధవారం జరిగిన 'మున్నూరు కాపు ఆత్మీయ సమ్మేళనం'లో కేటీఆర్ మాట్లాడుతూ, జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ప్రచారంలో మంత్రులు కొత్త వేషాలు వేసుకుని అభివృద్ధి చేస్తామని గల్లీ లీడర్లలా తిరుగుతున్నారని ఎద్దేవా చేశారు. ప్రజలను అంగట్లో సరుకులా కొని ఉప ఎన్నికలో గెలిచేందుకు కాంగ్రెస్ ప్రయత్నిస్తోందన్నారు. మరోవైపు కాంగ్రెస్ అభ్యర్థి స్వయంగా బెదిరింపులకు పాల్పడుతున్నారని, ఆయన గెలిస్తే పరిస్థితి ఎలా ఉంటుందో ఓటర్లు ఆలోచించాలని అన్నారు.

## ఎకరానికి రూ.10 వేల సాయం సరిపోదు.. రూ.50 వేలు ఇవ్వాలి

ఒక్కో ఎకరానికి రూ.50వేల పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు.భారీ వర్షాలకు రైతన్నల ఆరుగాలం కష్టం నీటిపాలైందని ఆవేదన వ్యక్తం చేశారు. చేతికొచ్చిన పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయని పేర్కొన్నారు. భారీ వర్షాలు రైతులకు ఎంతటి నష్టాన్ని మిగిల్చాయో సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ లో తారవ్వ అనే మహిళా రైతు ఆవేదన చూస్తే అర్థమవుతున్నదని తెలిపారు.తారవ్వ అధికారుల కాళ్లు పట్టుకున్న వీడియోను కవిత సోషల్ మీడియాలో షేర్ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా 4.50 లక్షల ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నాయని తెలిపారు. ఇలాంటి కష్టకాలంలో రైతులకు ప్రభుత్వం భరోసానివ్వాల్సిన అవసరం ఉన్నదని అభిప్రాయపడ్డారు. కాబట్టి ఒక్కో ఎకరానికి రూ.50వేలతో పాటు యాసంగి పంటల సాగు కోసం ఉచితంగా విత్తనాలు, ఎరువులు ఇచ్చి, రైతు భరోసా సాయాన్ని త్వరగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు.మొంథా తుపాను కారణంగా నష్టపోయిన రైతులను ప్రభుత్వం మానవతా దృక్పథంతో ఆదుకోవాలనీ తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవిత డిమాండ్ చేశారు.తెలంగాణ జాగృతి జనం బాట కార్యక్రమంలో భాగంగా కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలంలోని నుస్తులాపూర్, మక్తపల్లి గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు.ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ.. మొంథా తుపాను కారణంగా రైతులు దారుణంగా నష్టపోయారనీ.. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో నెలల తరబడిగా కొనుగోళ్లు చేయకపోవడం, దానికి తోడు వర్షాల కారణంగా రైతు పరిస్థితి దయనీయంగా మారిందనీ అన్నారు. ప్రభుత్వం ఎకరాకు రూ. పది వేలు పరిహారం ఇస్తామంటే ఏ మూలకు సరిపోదనీ, రైతులకు మేలు జరగాలంటే ఎకరాకు రూ. 50 వేలు పరిహారం ఇవ్వాలనీ డిమాండ్ చేశారు. మొలకెత్తిన, బూజు పట్టిన, తేమ శాతం ఎక్కువ ఉన్నా సరే ధాన్యం కొనుగోలు చేయాలనీ అన్నారు. నెల రోజులుగా ధాన్యం కుప్పలు పోసి ఉంచారనీ.. ఇప్పుడు ప్రకృతి వైపరీత్యం కారణంగా ధాన్యమంతా తడిసి పోయింది. వర్షాల కారణంగా ఇంకా నష్టం వాటిల్లే పరిస్థితి ఉందనీ అన్నారు. ధాన్యానికి మొలకలు వస్తున్నాయనీ ఇలాంటి సందర్భంలో తేమ శాతం 17 కన్నా తక్కువ ఉండాలని మిల్లర్లు కండిషన్లు పెడుతున్నారని అన్నారు.కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా ఇప్పటి వరకు అసలు కొనుగోలు కేంద్రాలే ఎందుకు ప్రారంభించలేదని కలెక్టర్ ని ప్రశ్నిస్తున్నానని, అసలు ఐకేపీ సెంటర్లు లేకుండా డైరెక్ట్ గా ధాన్యం మిల్లర్లే కొనుగోలు చేసేలా ఆదేశాలు ఇవ్వాలని రైతులు కోరుతున్నారని అన్నారు. ఐకేపీ సెంటర్ల నుంచి మిల్లర్ల వద్దకు ధాన్యం తీసుకెళ్లేందుకు రైతులకు అదనంగా ఖర్చు అవుతోందనీ, తేమ శాతం ఎక్కువ ఉన్న, బూజు పట్టిన, మొలకలు వచ్చిన సరే ధాన్యం కొనుగోలు చేసేలా మిల్లర్లకు ప్రభుత్వం ఆదేశాలు ఇవ్వాలనీ కోరారు. భూమి దస్తావేజులు లేవంటూ కౌలు రైతుల ధాన్యం కొనడం లేదని చెబుతున్నారనీ, ఈ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఎన్నో హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చింది. ఇప్పుడు రైతులను ఇబ్బంది పెట్టటం సరికాదు అన్నారు.రైతులకు ధాన్యం కొనేలా వెసులుబాటు ఇవ్వండనీ అన్నారు. కొనుగోలు కేంద్రాలు తక్షణమే ప్రారంభించాలనీ, వర్షాల కారణంగా చాలా జిల్లాల్లో వరి మొత్తం ఒరిగిపోయింది. అసలు కోసే పరిస్థితి కూడా లేదు. వాటికి సంబంధించిన నష్టాన్ని కూడా ప్రభుత్వం రైతులకు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఇప్పటి వరకు పంట నష్టం అంచనా వేయలేదు. ప్రభుత్వం, కలెక్టర్, అధికారులు ఏం చేస్తున్నారు? అని నిలదీశారు. అధికారులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని, మొంథా తుపాను పై రివ్యూ చేసి రైతులకు న్యాయం చేయాలని అన్నారు.

## శత్రువుల ఇంట్లోకి చొరబడి మరీ కొడతాం

సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ 150వ జయంతిని పురస్కరించుకుని శుక్రవారం గుజరాత్‌లోని 'స్టాట్యూ ఆఫ్ యూనిటీ' వద్ద జరిగిన కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. 'ఆపరేషన్ సిందూర్' ద్వారా శత్రు భూభాగంలోకి ప్రవేశించి మరీ దాడులు చేయగలమని భారత్ నిరూపించిందని ఆయన స్పష్టం చేశారు."ఎవరైనా భారత్ వైపు కన్నెత్తి చూసే సాహసం చేస్తే, భారత్ వారి ఇంట్లోకి చొరబడి మరీ దెబ్బకొడుతుందని 'ఆపరేషన్ సిందూర్'తో ప్రపంచమంతా చూసింది. ఈ రోజు పాకిస్థాన్‌కు, ఉగ్రవాద నిర్వాహకులకు భారత్ అసలైన శక్తి ఏంటో బాగా తెలుసు" అని ప్రధాని అన్నారు. దేశ భద్రత విషయంలో తమ ప్రభుత్వ దృఢ వైఖరి, సర్దార్ పటేల్ ఆశయాలకు అనుగుణంగానే ఉందని ఆయన పేర్కొన్నారు.జాతీయ ఐక్యతా దినోత్సవం (రాష్ట్రీయ ఏక్తా దివస్) సందర్భంగా ప్రధాని కాంగ్రెస్‌పై తీవ్ర విమర్శలు చేశారు. కాంగ్రెస్ పార్టీ పటేల్ ఆశయాలను పూర్తిగా మరిచిపోయిందని ఆరోపించారు. కేవలం బాహ్య శత్రువులకే కాకుండా నక్సలిజం, చొరబాట్లు వంటి అంతర్గత సవాళ్లను ఎదుర్కోవడంలో కూడా తమ ప్రభుత్వానికి పటేల్ ఆదర్శాలే మార్గనిర్దేశం చేస్తున్నాయని తెలిపారు."2014కు ముందు దేశంలోని అనేక ప్రాంతాల్లో నక్సలైట్లు సమాంతర పాలన సాగించారు. పాఠశాలలు, ఆసుపత్రులను పేల్చివేస్తుంటే, నాటి ప్రభుత్వాలు నిస్సహాయంగా చూశాయి. మేము అర్బన్ నక్సల్స్‌పై కఠినంగా వ్యవహరించాం. దాని ఫలితాలు ఇప్పుడు కనిపిస్తున్నాయి. గతంలో 125 జిల్లాల్లో ఉన్న నక్సల్స్ ప్రభావం ఇప్పుడు కేవలం 11 జిల్లాలకే పరిమితమైంది" అని మోదీ వివరించారు.చొరబాట్లు దేశ ఐక్యతకు పెను ముప్పుగా పరిణమించాయని ప్రధాని హెచ్చరించారు. "గత ప్రభుత్వాలు ఓటు బ్యాంకుల కోసం దేశ భద్రతను పణంగా పెట్టాయి. దేశం బలహీనపడినా చొరబాటుదారుల కోసం పోరాడేవారు పట్టించుకోరు. కానీ దేశ భద్రత, గుర్తింపు ప్రమాదంలో పడితే ప్రతి పౌరుడూ ప్రమాదంలో పడినట్లే. అందుకే, చట్టవిరుద్ధంగా నివసిస్తున్న ప్రతి చొరబాటుదారుడిని దేశం నుంచి తొలగించాలని మనం సంకల్పించుకోవాలి" అని ఆయన పిలుపునిచ్చారు.భిన్నత్వంలో ఏకత్వం అనే పటేల్ సందేశాన్ని గుర్తుచేస్తూ ప్రధాని తన ప్రసంగాన్ని ముగించారు. "ఐక్య భారతదేశంలో విభిన్న ఆలోచనలను గౌరవించాలి. అభిప్రాయ భేదాలు ఉండొచ్చు, కానీ హృదయాల్లో భేదాలు ఉండకూడదు" అని ఆయన అన్నారు. అంతకుముందు, ప్రధాని మోదీ 182 మీటర్ల ఎత్తైన పటేల్ విగ్రహానికి పుష్పాంజలి ఘటించి, హాజరైన వారితో ఏక్తా దివస్ ప్రతిజ్ఞ చేయించారు. 2014 నుంచి ప్రతి ఏటా అక్టోబర్ 31న సర్దార్ పటేల్ జయంతిని జాతీయ ఐక్యతా దినోత్సవంగా జరుపుకుంటున్న విషయం తెలిసిందే.బిహార్‌ను అభివృద్ధి చేసే ఉద్దేశ్యం కాంగ్రెస్, ఆర్జేడీలకు ఏమాత్రం లేదని ప్రధాని మోదీ అన్నారు. ముజఫర్‌పూర్‌లో జరిగిన భారీ ర్యాలీలో విపక్షాలపై ఆయన విమర్శల వర్షం కురిపించారు.ఎన్డీయే ప్రభుత్వమే నిక్కచ్చిగా బిహార్ అభివృద్ధి కోసం పనిచేస్తుందన్నారు. అదే సమయంలో సంస్కృతీ సంప్రదాయాలకు కూడా ఎన్డీయే కూటమి విలువనిస్తుందన్నారు. కానీ విపక్షాలు మాత్రం సంప్రదాయాలను అవమానిస్తారని ఆగ్రహం వ్యక్తంచేశారు. పవిత్రమైన 'ఛట్ పూజ' పండుగను విపక్షాలు కించపరిచాయని, బిహారీలు పవిత్రంగా చేసుకునే ఈ పండుగ వారి దృష్టిలో డ్రామాలని మోదీ అన్నారు.తమ ప్రభుత్వం ఈ పండుగకు యునెస్కో గుర్తింపు తెచ్చేందుకు ప్రయత్నిస్తోందని చెప్పిన ఆయన.. ఈ పండుగను, ఛఠీ మాతను కించపరిచిన విపక్షాలను ఎన్ని తరాలు గడిచినా బిహారీలు క్షమించరన్నారు. బుధవారం ఇదే నియోజకవర్గంలో ప్రసంగించిన విపక్ష నేత రాహుల్ గాంధీ.. ఛట్ పూజ సందర్భంగా యమునా నదిలో మోడీ మునగడం అంతా పెద్ద డ్రామా అన్నారు. ఈ వ్యాఖ్యలపై అధికార ఎన్డీయే కూటమి నేతలు మండిపడ్డారు. ఈ పండుగ విశిష్టత రాహుల్‌కు తెలియదనే విషయం ఈ వ్యాఖ్యలతో స్పష్టం అవుతోందని కేంద్ర మంత్రి అమిత్ షా అన్నారు. ప్రధాని మోడీని అవమానించిన రాహుల్.. ఛఠీ మాతను కూడా కించపరిచారని గుర్తుచేశారు. 'మీ పార్టీ నేతలు పీఎం తల్లిని అవమానిస్తే.. మీరు ప్రధానితోపాటు ఛఠీ మాతను కూడా కించపరిచారు. నవంబరు 14న బాక్సులు తెరిచినప్పుడు మీ మహాకూటమి తుడిచిపెట్టుకుపోతుంది' అంటూ విమర్శించారు.

## ఏ శాఖ ఇచ్చినా నిబద్ధతతో పనిచేస్తా...

తెలంగాణ రాష్ట్ర మంత్రిగా ప్రమాణం చేసిన విషయం తెలిసిందే.ఈ క్రమంలోనే మంత్రి అజారుద్దీన్ మీడియాతో మాట్లాడుతూ.. కుటుంబ సభ్యులు, పార్టీ ముఖ్య నేతలు, కుటుంబ సభ్యుల ఎదుట మంత్రిగా ప్రమాణం చేయడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. తనకు ఈ అవకాశం ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ హై కమాండ్‌కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. దేశ ప్రజలందరికీ తానేంటో తెలుసని..తనకు ఎవరి సర్టిఫికేట్ అవసరం లేదని కామెంట్ చేశారు. ఏ శాఖ ఇచ్చినా నిబద్ధతతో పని చేస్తానని.. తనకు ఏ శాఖ ఇవ్వాలో సీఎం నిర్ణయం తీసుకుంటారని అన్నారు. ఎవరో చేసిన కామెంట్స్‌కు తాను సమాధానం చెప్పాల్సిన అవసరం లేదని కిషన్‌రెడ్డి వ్యాఖ్యలపై స్పందించేందుకు మంత్రి అజారుద్దీన్ నిరాకరించారు.తెలంగాణ రాష్ట్ర మంత్రిగా కాంగ్రెస్ సీనియర్ నేత, భారత జట్టు మాజీ కెప్టెన్ మహమ్మద్ అజారుద్దీన్ ప్రమాణం చేశారు.ఆయనతో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ప్రమాణస్వీకారం చేయించారు. రాజ్‌భవన్ లోని దర్బార్ హాలులో జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా సీఎం రేవంత్ రెడ్డి , స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క పాల్గొన్నారు.అదేవిధంగా మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, దామోదర్ రాజనర్సింహ, తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ఇతర మంత్రులు, ప్రభుత్వ సలహాదారులు, సీఎస్ రామకృష్ణ రావు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, డీజీపీ శివధర్ రెడ్డి ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం మహమ్మద్ అజారుద్దీన్‌కు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మతో పాటు సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులంతా ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. సరిగ్గా మధ్యాహ్నం 12.25కు ప్రారంభమైన ప్రమాణ స్వీకార కార్యక్రమం కేవలం 9 నిమిషాల్లో ముగిసింది.తనకు మంత్రి పదవి ఇవ్వడంపై బీజేపీ నేత కిషన్ రెడ్డి ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారని, తనకు ఎవరి సర్టిఫికెట్ అవసరం లేదని మహమ్మద్ అజారుద్దీన్ అన్నారు. మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ, తనపై వచ్చినవి ఆరోపణలు మాత్రమేనని అన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ నేతలు చేస్తున్న విమర్శలు సరికాదని ఆయన అన్నారు. తనపై ఒక్క కేసులో కూడా నేరం రుజువు కాలేదని ఆయన స్పష్టం చేశారు.తన గురించి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి పూర్తిస్థాయి అవగాహన లేదని వ్యాఖ్యానించారు. తన దేశభక్తి గురించి విమర్శలు చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కొంతకాలంగా తనపై నిరాధార ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. తనకు మంత్రి పదవి రావడానికి, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలకు సంబంధం లేదని స్పష్టం చేశారు. ఈ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తప్పకుండా గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు.మంత్రిగా అవకాశం కల్పించినందుకు ఏ శాఖ ఇచ్చినా ఇబ్బంది లేదని అజారుద్దీన్ అన్నారు. మంత్రి పదవి దక్కినందుకు చాలా సంతోషంగా ఉందని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. దేశద్రోహులకు మంత్రి పదవి ఎలా ఇస్తారని కిషన్ రెడ్డి ప్రశ్నించిన విషయం తెలిసిందే. ఈ వ్యాఖ్యలపై అజారుద్దీన్ పై విధంగా స్పందించారు.

# నవీన్ యాదవ్ ను గెలిపిస్తే.జూబ్లీహిల్స్ ను అభివృద్ధి చేసుకుందాం బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సాగరం వెంకటస్వామి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికరపు రాకేష్

*- రెండవ రోజు జూబ్లీహిల్స్ నియోజకవర్గం లో ఎర్రగడ్డ బంజారా నగర్ ఆనంద్ నగర్ లో వేములవాడ కాంగ్రెస్ పార్టీ నాయకుల ఎన్నికల ప్రచారం*

**మేకార్తి దినపత్రిక నవంబర్ 01 ప్రతినిధి**

ఈరోజు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు కోసం వేములవాడ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆదేశాల మేరకు జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఎర్ర గడ్డ బంజారా నగర్, ఆనంద్ నగర్ లో గడపగడపకు తిరుగుతూ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు అవుతున్న సందర్భంలో అనేక సంక్షేమ పథకాలు పేద ప్రజలకు అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కిందని వారు అన్నారు.. పేద బడుగు బలహీన వర్గాలకు అండగా ఉండే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని వారన్నారు. ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు కట్టించినటువంటి ఘనత రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి దక్కుతుందని అందుకు జూబ్లీహిల్స్ ఓటర్ మహాశయులందరూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ చేతి గుర్తుపైన ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను వేడుకోవడం జరిగింది. రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేసిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి దక్కిందని వారన్నారు.గత పది ఏళ్లలో టిఆర్ఎస్ పాలలో ఏ ఒక్కరు కూడా ఉద్యోగాలు కల్పించలేదని కాంగ్రెస్ పార్టీ వచ్చిన తర్వాత విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు కల్పించిన ఘనత కాంగ్రెస్ పార్టీ అని గుర్తు చేశారు... కాంగ్రెస్ పార్టీతోనే పేద బడుగు వర్గాలకు న్యాయం జరుగుతుందని న్యాయం చేస్తుందని నమ్మకం ప్రజల్లో ఉందని అందుకోసమే తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని వారు అన్నారు రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీకి



ప్రజలు అండగా ఉంటారని వారన్నారు.. విద్యావంతుడు చదువుకున్న వ్యక్తి నవీన్ యాదవ్ గెలిపించుకుంటేనే జూబ్లీహిల్స్ అభివృద్ధి జరుగుతుందని వారన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో జూబ్లీహిల్స్ నియోజకవర్గం వెనుకబాటుకు గురి కావడం జరిగిందని మళ్లీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఇక్కడ నవీన్ యాదవ్ గెలిచిన తర్వాత జూబ్లీహిల్స్ నియోజకవర్గం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లడం జరుగుతుంది కాబట్టి అందరూ చేతి గుర్తుపై ఓటు వేసి నవీన్ యాదవ్ భారీ మెజార్టీతో గెలిపించవలసిందిగా అందరినీ చేతులు జోడించి వేడుకుంటున్నామని వారు అన్నారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికరం రాకేష్, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కూరగాయల కొమరయ్య, మాజీ ఎంపిటిసి హైమద్ పషా, బీసీ సెల్ నియోజకవర్గం ఇంచార్జ్ అంబాటి చంద్రశేఖర్ యాదవ్, మైనార్టీ పట్టణ అధ్యక్షులు అక్రమ్, అక్కనపెల్లి నరేష్ తదితరులు ఉన్నారు....

# విద్యార్థుల ఖాతాల్లోకే డబ్బులు

**- మేకార్తి దినపత్రిక నవంబర్ 01 ప్రతినిధి**



తెలంగాణ : ఎస్టీ, బీసీ, మైనార్టీ, ఈ బి సి విద్యార్థులకు గుడ్ న్యూస్. ఇకపై నేరుగా వారి ఖాతాల్లోకే ఫీజు రీయింబర్స్‌మెంట్ సోమ్ము జమ కానుంది. పెండింగ్ బకాయిలు ఉండటంతో కొన్ని కాలేజీలు విద్యార్థుల నుంచి బలవంతంగా ఫీజులు వసూలు చేస్తున్నట్లు ఆరోపణలు రావడంతో ఈ మేరకు ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే అందిస్తున్న విద్యార్థుల తరహాలో మిగతా వారికీ అమలు చేయాలని చూస్తున్నట్లు సమాచారం. ఏటా 12.5 లక్షల మంది విద్యార్థులకు ప్రభుత్వం రూ.2,600 వెచ్చిస్తోంది.

# నేటి నుంచి ఇంటర్ పరీక్ష ఫీజు స్వీకరణ

**మేకార్తి దినపత్రిక నవంబర్ 01 ప్రతినిధి**



నేటి నుంచి ఇంటర్ పరీక్ష ఫీజు స్వీకరణ తెలంగాణ : ఇంటర్ వార్షిక పరీక్షల ఫీజును నేటి నుంచి స్వీకరించనున్నారు. లేట్ ఫీజు లేకుండా ఈ నెల 14 వరకు చెల్లించొచ్చు. రూ.100 ఫైన్ తో ఈ నెల 16-24, రూ.500తో ఈ నెల 26 నుంచి డి ఈ సి 1 వరకు, రూ.2వేల జరిమానాతో డి ఈ సి 10 నుంచి 15 వరకు స్వీకరిస్తారు. ఈ ఎన్ జి ప్రాక్టికల్స్ కు రూ.100 చెల్లించాల్సి ఉంటుంది. జనరల్ స్టూడెంట్స్ కు రూ.630, ఫస్టియర్ ఒకేషనల్ కిరూ.870, సెకండియర్ ఆర్ట్స్ కు రూ.630, సెకండియర్ సైన్స్, ఒకేషనల్ కి రూ.870 చెల్లించాలి.

# మహిళలు,విద్యార్థినిలు ఎలాంటి సమస్య ఉన్న నిర్భయంగా సంప్రదించండి

**- సోషల్ మీడియాలో అపరిచిత వ్యక్తులతో వ్యక్తిగత సమాచారం పంచుకోవద్దు**

**- విద్యాసంస్థలల్లో ర్యాగింగ్, ఇవిటీజింగ్, పోక్సో యాక్ట్ /లైంగిక వేధింపులపై అవగాహన కార్యక్రమాలు.**

**- మహిళలను వేధిస్తున్న పోకిరీలపై గడిచిన 10 నెలలో 27 కేసులు ,35 పెట్టి కేసులు నమోదు.**

**- మహిళలు,విద్యార్థినిలు వేధింపులకు గురైతే షీ టీమ్ నెంబర్ 8712656425 కు పిర్యాదు చేసినచో చట్టపరమైన చర్యలు**

**- జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే ఐపిఎస్**

**మేకార్తి దినపత్రిక నవంబర్ 1 సిరిసిల్ల ప్రతినిధి**

విద్యార్థినులు,మహిళలు వేధింపులకు గురైనప్పుడు భయపడొద్దని, ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేస్తే నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ భరోసా ఇచ్చారు.జిల్లాలో షీ టీమ్ బృందం విద్యాసంస్థల్లో,మహిళలు పని చేసే ప్రదేశాల్లో ర్యాగింగ్/ ఇవిటీజింగ్/ పోక్సో/ షీ టీమ్స్/ మహిళ చట్టలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది.గడిచిన 10 నెలలో షీ టీమ్ కు వచ్చిన ఫిర్యాదులలో 27 ఎఫ్ ఐ ఆర్ లు,35 పెట్టి కేసులు నమోదు చేసి మహిళలను, విద్యార్థినులను వేధిస్తున్న వారిని గుర్తించి వారియెక్క తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సెలింగ్ నిర్వహించడం జరిగిందిఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.విద్యార్థినులు,మహిళలు అభద్రత బావనికి గురైనప్పుడు భయపడొద్దని,ధైర్యంగా ముందుకు వచ్చి షీ టీం కి ఫిర్యాదు చేస్తే నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని, జిల్లాలో



మహిళల, విద్యార్థినిల రక్షణకై ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతోందని ప్రధానంగా మహిళలు, విద్యార్థినిలు అపరిచిత వ్యక్తులతో అప్రమత్తంగా ఉండాలని, మీ వ్యక్తిగత సమాచారాన్ని వారితో పంచుకోవద్దని,ముఖ్యంగా సామాజిక మాద్యమాల్లో పరిచమయమ్యే వ్యక్తులతో మరింత అప్రమత్తం వుండాలని సూచించారు.మహిళలు తాము పనిచేసే ప్రదేశాల్లోగాని,మరేక్కడ్కెన ల్కెంగిక వేధింపులకు గురౌవుతున్న,ర్యాగింగ్ లాంటి వేధింపులకు గురౌవుతున్న మహిళలు,విధ్యార్థునులు,బాలికలు మౌనంగా ఉండకుండా, ధ్కెర్యంగా పిర్యాదు చేయాలని సూచించారు.ఎవరైనా ఆకతయులు మహిళలను,యువతులను వేధింపులకు గురిచేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. విద్యాసంస్థలల్లోఎవరైనా వేధించిన,రోడ్డుపై వెళ్లేటప్పుడు,పని చేసే ప్రదేశాల్లో అవహేలనగా మాట్లాడిన ఉద్దేశపూర్వకంగా వెంబడించిన వెంటనేజిల్లా షీ టీమ్ నెంబర్ 8712656425 పిర్యాదు చేసినచో వారి మీద చట్టపరమైన చర్యాలు తీసుకోవడం జరుగుతుంది అని ఎస్పీ తెలిపారు.

# పేదింటి కూతురు పెళ్లికి ఆర్థిక సహాయం

**- బి ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బొంగు రాజేందర్ రెడ్డి**



**మేకార్తీ దినపత్రిక నవంబర్ 1**
**సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల నవజీవన్.**

చేర్యాల మండలం ఆకునూరు గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన మంగలి తిరుపతి రమ దంపతుల కూతురు వివాహానికి ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నాయి అని సమాచారం తెలుసుకొని వారి ఇంటికి వెళ్లి తన వంతు సాయంగా 5000 రూపాయలు అందించిన బి.ఆర్.ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బొంగు రాజేందర్ రెడ్డి ఈ కార్యక్రమంలో ఆకునూరు గ్రామానికి చెందిన పెద్దలు మరియు యువకులు బి ఆర్ ఆర్ ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్‌లో చేరిన టీ-టీడీపీ జనరల్ సెక్రటరీ శ్రీనివాస్ తోపాటు పలువురు నాయకులు





**- కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన కేటీఆర్ కామెంట్స్**

**- పెద్ద ఎత్తున బీఆర్ఎస్ పార్టీలో చేరిన నాయకులకు స్వాగతం**

**- ఆయన వేసిన నామినేషన్ విత్ డ్రా చేసుకొని బీఆర్ఎస్‌కు సపోర్ట్ చేస్తున్న ప్రవీణ్‌కు అభినందనలు**

**- శ్రీనివాస్ నాయుడు చాలా కాలం నుంచి ఎన్నో కార్యక్రమాలు చేస్తున్నారు**

**- ఐదేళ్ల కిందటే రావాల్సిన నాయకుడు ఇప్పుడు వచ్చారు**

**- మన పార్టీ నుంచి గెలిచి మేయర్ అయిన వ్యక్తి ఇప్పుడు అధికార పార్టీలో చేరారు**

**మేకార్తి దినపత్రిక నవంబర్ 01 ప్రతినిధి**

రేవంత్ రెడ్డే ఏ పనులు చేయట్లేదు.. ఇక.. మేయర్ మనకు ఏం పనులు చేస్తుంది అహానా పెళ్లంట సినిమా తరహాలో రాష్ట్రంలో పరిస్థితులు ఉన్నాయి కోడిని వేలాడదీసి పచ్చడి మెతుకులు పెడతున్నారు తులం బంగారం అని.. గ్యారెంటీ కార్డులు ఇచ్చి అరచేతిలో స్వర్గం చూపించారు గ్యారెంటీ కార్డులు ఇంటింటికి పంచి ఆగమాగం చేశారు కేసీఆర్ ఆడబిడ్డ పెళ్లికి లక్ష రూపాయలు ఇస్తే.. పైనుంచి తులం బంగారం కూడా ఇస్తానని మాట తప్పారు రేవంత్ రెడ్డి ఇప్పుడు తులం బంగారం ఇవ్వకపోగా.. మెడలో గొలుసు కూడా లాక్కెళ్తున్నారు ఫ్రీ బస్ ఇస్తున్నామని చెప్పి.. భార్య ఫ్రీ ఇచ్చి.. భర్త నుంచి డబుల్ చార్జీలు వసూలు చేస్తున్నారు కల్యాణలక్ష్మీ, షాదీముబారక్ కేసీఆర్ అమలు చేశారు.. కేసీఆర్ కిట్ ఇచ్చారు ఆడపిల్ల పుడితే రూ.13వేలు, అబ్బాయి పుడితే రూ.12 వేలు ఇచ్చాం ఇలా ఎన్నో కార్యక్రమాలు కేసీఆర్ హయాంలో జరిగాయి కేసీఆర్ కిట్ బంద్, న్యూట్రిషన్ కిట్ బంద్, రంజాన్ తోఫా బంద్, బతుకమ్మ చీరలు బంద్.. అన్నీ బంద్ అయ్యాయి. ఎన్నికలు వస్తుంటాయి.. పోతుంటాయి ఎన్నికలు వస్తే ఎవరైనా ఏం చేస్తారో చెప్తారు.. కానీ బెదిరిస్తారా..? ఈయనేమో అన్ని బంద్ చేస్తానని బెదిరిస్తున్నారు రేవంత్ రెడ్డికి పదవి ఇచ్చిందే ప్రజలు.. అది మర్చిపోయి రాజులా ఫీలవుతున్నారు జూబ్లీహిల్స్ ప్రజలు కాంగ్రెస్ తోక కత్తరించేందుకు రెడీగా ఉన్నారు అసలు కాంగ్రెస్‌కు ప్రజలు ఎందుకు ఓటేయాలి రియల్ ఎస్టేట్ నాశనం చేశారు.. రెండేళ్లలో ఏం మంచిపని చేశారో చెప్పాలి ఇందిరమ్మ రాజ్యం అంటూ పేదల ఇళ్లు కూలగొడుతున్నారు హైడ్రా, బుల్డోజర్ పేరుతో పేదలపై జులుం ప్రదర్శిస్తున్నారు

ఇచ్చిన ఒక్క హామీని ప్రజలు కూడా ఈ ప్రభుత్వం అమలు చేయలేదు 420 హామీలు ఇచ్చారు.. బీసీ, ఎస్సీ డిక్లరేషన్ అంటూ నోటికొచ్చిన హామీలు ఇచ్చారు రేవంత్ రెడ్డి ప్రజల సొమ్ముకు ధర్మ కర్త అంతే.. ఇష్టమొచ్చినట్లు మాట్లాడితే ప్రజలు బుద్ధి చెబుతారు ఈ నెల 11న ఎన్నికలు ఉన్నాయి మాగంటి గోపినాథ్ అనారోగ్యంతో చనిపోతే ఈ ఎన్నికలు వచ్చాయి ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని కేసీఆర్ మాగంటి సునీతకు టికెట్ ఇచ్చారు భర్త చనిపోయి మాగంటి సునీత ఏడిస్తే.. దాన్ని కూడా డ్రామా అంటున్నారు

ఒక ఆడబిడ్డ ఏడిస్తే కూడా ఇంత అన్యాయంగా మాట్లాడతారా ఆడబిడ్డను అవమానిస్తున్న వారికి బుద్ధి చెప్పాల్సిందే అధికారంలోకి రాగానే మేయర్, ఇతర నేతలు కాంగ్రెస్‌లో చేరినా.. ప్రజలు మాతోనే ఉన్నారు జూబ్లీహిల్స్ విజయంతోనే బీఆర్ఎస్ జైత్రయాత్ర ప్రారంభం కావాలి కేసీఆర్‌ను మళ్లీ ముఖ్యమంత్రిగా తెచ్చుకోవాలి ఆడబిడ్డల ఆశీర్వాదంతో మాగంటి సునీత ఘన విజయం సాధించబోతున్నారు

# తుఫాన్ నష్టంపై సమగ్ర నివేదిక ఇవ్వాలి

**- ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**- వివిధ శాఖల అధికారులతో సమీక్ష**




**మేకార్తి దినపత్రిక నవంబర్ 01 సిరిసిల్ల ప్రతినిధి**

తుఫాన్ నష్టంపై సమగ్ర నివేదిక ఇవ్వాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. ఇటీవల తుఫాన్ తో జిల్లాలో జరిగిన నష్టం అంచనాలు రూపొందించడంపై వివిధ శాఖల అధికారులతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో శనివారం సమీక్ష సమావేశం నిర్వహించారు.ఇటీవల తుఫాన్ కారణంగా పాక్షికంగా, పూర్తిగా నష్టపోయిన ఇండ్ల వివరాలను రెవెన్యూ అధికారులు, పంట నష్టంపై వ్యవసాయ శాఖ అధికారులు, రోడ్లు, బ్రిడ్జిలు, కల్వర్టులు నష్టంపై ఆర్అండ్ బీ, పీఆర్ అధికారులు, స్కూల్స్, అంగన్వాడి కేంద్రాలు, రెసిడెన్షియల్ హాస్టళ్ల, ప్రభుత్వ శాఖల భవనాల్లో లీకేజీలపై డీఈఓ, డీడబ్ల్యూఓ, ప్రాజెక్టులు, చెరువులు, కుంటల లీకేజీలు, మరమ్మత్తుపై నీటి పారుదల శాఖ అధికారులు, విద్యుత్ స్తంభాలు, సబ్ స్టేషన్లలో నష్టం అంచనాలు సెస్ అధికారులు ప్రభుత్వ నిబంధనల ప్రకారం పూర్తి నివేదికను మంగళవారంలోగా అందజేయాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. సమీక్ష సమావేశం లో అదనపు కలెక్టర్ రెవెన్యూ గడ్డం నగేష్, సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవోలు వెంకటేశ్వర్లు, రాధాభాయ్, ఈఈ ఆర్అండ్ బీ నరసింహాచారి, డీఏఓ అఫ్జల్ బేగం, జిల్లా నీటి పారుదల శాఖ అధికారి కిషోర్ కుమార్, సెస్ ఎండీ భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఉప ఎన్నిక ప్రచారంలో ముస్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి

మేకార్తి దినపత్రిక నవంబర్ 01 హైదరాబాద్



జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఎర్రగడ్డ డివిజన్ నందన్ నగర్ లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గారికి మద్దతుగా సిరిసిల్ల నియోజకవర్గం ముస్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి గడప గడపకు వెళ్లి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఓటర్లను కలుసుకొని ప్రభుత్వ కార్యక్రమాలను వివరించారు. కాంగ్రెస్ గెలుపుతోనే జూబ్లీహిల్స్ నియోజకవర్గం అభివృద్ధి సాధ్యమని ప్రజలను చైతన్య పరిచారు ఈ కార్యక్రమంలో ముస్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొనడం జరిగింది

# కాశిబుగ్గ ఆలయంలో తొక్కిసలాట తొమ్మిదిమంది మృతి

– శివ శంకర్. చలువాది

మేర్తి దినపత్రిక నవంబర్ 01 ప్రతినిధి



శ్రీకాకుళం జిల్లాలో ఘోర విషాదం చోటు చేసుకుంది. కాశిబుగ్గ వేంకటేశ్వర స్వామి ఆలయంలో తొక్కిసలాట జరిగింది. ఈ ఘటనలో తొమ్మిది మంది భక్తులు మృతి చెందగా.. పలువురు గాయపడినట్లు సమాచారం. కాగా మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది.ఏకాదశి కావడంతో వేంకటేశ్వర స్వామి ఆలయానికి భక్తులు భారీగా తరలి వచ్చారు. రెయిలింగ్ ఊడటంతో భక్తులు కింద పడ్డారు.

# తీన్మార్ మల్లన్న ను కలిసిన డాక్టర్ జవాజి అంజయ్య గౌడ్



మేకార్తి దినపత్రిక నవంబర్ 01 ప్రతినిధి

హైదరాబాదులో క్యూ న్యూస్ ఆఫీస్ తెలంగాణ రాజ్యాధికారి పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు మరియు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న కలిసిన వండర్ బుక్ ఆఫ్ రికార్డు ఇంటర్నేషనల్ కోఆర్డినేటర్ జానపద బ్రహ్మ అవార్డు గ్రహీత డాక్టర్ జవాజి అంజయ్య గౌడు తీన్మార్ మల్లన్నను మర్యాదపూర్వకంగా కలిసి సాల్వతో ఘనంగా సన్మానం చేసి ధన్యవాదాలు తెలియజేశారు.

# అకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్ రజిత

మేకార్తి దినపత్రిక నవంబర్ 01 సిరిసిల్ల ప్రతినిధి



రాజన్న సిరిసిల్ల ఆకస్మికంగా తనిఖీల్లో భాగంగా సిరిసిల్ల పట్టణ ఆరోగ్య కేంద్రం అంబేద్కర్ నగర్ వ్యాధినిరోధక టీకాల కార్యక్రమంపై తనిఖీ నిర్వహించినారు. ఈ తనిఖీ లో వ్యాక్సిన్ నిల్వ ఉంచే వ్యాధి నిరోధక టీకాల గోల్డ్ చైన్ రికార్డులను పరిశీలించి, కేంద్ర ఆరోగ్య పథకాల లక్ష్యాలపై స్థానిక వైద్యాధికారి మరియు వైద్య సిబ్బందితో సమీక్షించి లక్ష్యాలు సకాలంలో సాధించాలని సూచించినారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ రేఖ, సూపర్వైజర్ భాగ్య లక్ష్మి, సిబ్బంది పాల్గొన్నారు.

# నవీన్ యాదవ్ గెలుపుకై గడప గడపకు ప్రచారం

– ముస్తాబాద్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎల్లా బాల్రెడ్డి

మేకార్తి దినపత్రిక నవంబర్ 01 ప్రతినిధి



జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఉప ఎన్నిక ప్రచారంలో ముస్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఎర్రగడ్డ డివిజన్ నందన్ నగర్ లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ కి మద్దతుగా సిరిసిల్ల నియోజకవర్గం ముస్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి గడప గడపకు వెళ్లి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఓటర్లను కలుసుకొని ప్రభుత్వ కార్యక్రమాలను వివరించారు. కాంగ్రెస్ గెలుపుతోనే జూబ్లీహిల్స్ నియోజకవర్గం అభివృద్ధి సాధ్యమని ప్రజలను చైతన్య పరిచారు.

# నవంబర్ 15 న ప్రత్యేక లోక్ అదాలత్

– జిల్లా న్యాయ సేవాధికర సంస్థ కార్యదర్శి రాధిక జైస్వాల్

మేకార్తి దినపత్రిక నవంబర్ 01 సిరిసిల్ల ప్రతినిధి

తెలంగాణ రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి మరియు తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికర సంస్థ, హైదరాబాద్ ప్యాట్రన్ ఇన్ చీఫ్ ఆదేశాల మేరకు తేదీ:15.11.2025న తెలంగాణలోని అన్ని కోర్టులలో ప్రత్యేక లోక్ అదాలత్ నిర్వహించనున్నారు. రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న యాక్ట్ కేసులు, కాంపౌండబుల్ క్రిమినల్ కేసులు, కుటుంబ తగాదాలు, మోటార్ వాహనాల కేసులు, పెండింగ్‌లో ఉన్న సివిల్ కేసులు, బ్యాంక్ కేసుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించి మరిన్ని పెండింగ్ కేసుల పరిష్కారం కోసం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు..గౌరవనీయులైన మొదటి అదనపు జిల్లా మరియు సెషన్స్ జడ్జి శ్రీమతి బి. పుష్పలత సూచనల మేరకు (ఎఫ్ .ఏ .సి ప్రిన్సిపల్ జిల్లా మరియు సెషన్స్ జడ్జి – కమ్ – ఛైర్‌పర్సన్, జిల్లా న్యాయ సేవాధికర సంస్థ, శనివారం రోజున రాధిక జైస్వాల్, కార్యదర్శి, డి ఎల్ ఎస్ ఏ శ్రీమతి కె. సృజన వ




అదనపు జూనియర్ సివిల్ న్యాయమూర్తి కుమారి.జి. మేఘన, వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి రాజన్న సిరిసిల్ల జిల్లాలోని పోలీసు అధికారులతో ప్రత్యేక లోక్ అదాలత్ పై సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎక్కువ కేసుల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. సిరిసిల్ల బార్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీ.జె.శ్రీనివాసరావు, లోక్ అదాలత్ సభ్యుడు శ్రీ.Ch.భాస్కర్ లు పాల్గొన్నారు.

# ప్రభుత్వ దవాఖానల్లో ప్రసవాల సంఖ్య పెంచాలి

– ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్

– హన్మాజీపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, జడ్పీ ఉన్నత పాఠశాలలో ఆకస్మిక తనిఖీ

మేకార్తి దినపత్రిక నవంబర్ – 01 సిరిసిల్ల ప్రతినిధి

జిల్లాలోని ప్రభుత్వ దవాఖానల్లో ప్రసవాల సంఖ్య పెంచేందుకు కృషి చేయాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.

వేములవాడ మండలం హన్మాజీపేటలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఇంచార్జి కలెక్టర్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పీ హెచ్ సీ లో సిబ్బంది హాజరు, ఓపీ, మందుల రిజిస్టర్,






వ్యాక్సిన్ గది, మందులు ఇచ్చే గదిని పరిశీలించారు. దవాఖానలో అందుతున్న వైద్య సేవలపై రోగుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. గర్భిణీలు అందరూ ప్రభుత్వ దవాఖానల్లో పేర్లు నమోదు చేసుకునేలా చూడాలని, ఇక్కడ అందుతున్న సేవలు, వసతులపై అవగాహన కల్పించాలని నిరంతరం పరీక్షలు చేసి వైద్యం అందించాలని సూచించారు. సర్కార్ దవాఖానల్లోనే ప్రసవాలు చేసుకునేలా ప్రోత్సహించాలని పేర్కొన్నారు. ఆశా కార్యకర్తలతో సమావేశం నిర్వహించి, సీజనల్ వ్యాధులు తదితర అంశాలపై అవగాహన కల్పించాలని సూచించారు. వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పై ఆసుపత్రికి వచ్చే వారికి వివరించాలని తెలిపారు.

## మెనూ ప్రకారం భోజనం అందించాలి

వేములవాడ మండలం హన్మాజీపేటలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుల, సిబ్బంది రిజిస్టర్లు తనిఖీ చేశారు. తరగతి గదుల్లో విద్యా బోధనను పరిశీలించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం విద్యార్థులకు అందించాలని సూచించారు. విద్యాలయం ఆవరణ శుభ్రంగా ఉండేలా చూసుకోవాలని ఆదేశించారు.

# పేదల బంధువు ఆది శ్రీనన్న సహకారం, ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం, పేదింటికల సంపూర్ణం

– మేడిపల్లి మండలంలోని కొండాపూర్ గ్రామంలో మొదటి ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశానికి లబ్ధిదారుకు చీరె–సారె కానుకతో కాంగ్రెస్ శ్రేణులు

మేకార్తి దినపత్రిక నవంబర్ 01 ప్రతినిధి

ఈ రోజు మేడిపల్లి మండలం కొండాపూర్ గ్రామంలో నిరుపేద కుటుంబం అయినా కుత్తల పవిత్ర ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశంలో పాల్గొన్న గ్రామ కాంగ్రెస్ నాయకులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు వారు మాట్లాడుతూ! పెద్దలు మన గౌరవ వేములవాడ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సహకారంతో మన రాష్ట్ర కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం తొడ్పాటు తో కొండాపూర్ గ్రామానికి మంజూరు అయినా 30 ఇందిరమ్మ ఇండ్లలో మొదటిగా పూర్తి అయి ఈ రోజు గృహప్రవేశం చేయడం ఎంతో సంతోషం అని తెలిపారు, రాష్టంలో ప్రతి పేదింటి కల నెరవేర్చటం, పేదోళ్ల జీవితాల్లో వెలుగులు నింపడం కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యం అన్నారు..పక్షపాతం లేకుండా కులాలకు, మతాలకు, పార్టీలకు అతీతంగా ప్రతి ఇల్లు లేని పేదవారికి గూడు నిర్మించడం ఆది శ్రీనన్న లక్ష్యం అన్నారు వారూ పంపిన చీరె–సారె కానుకను లబ్ధి దారులకు అందించారు..అలాగే లబ్ధిదారు పవిత్ర మాట్లాడుతూ మా స్వంత ఇంటి కలనెరవేరుతుంది అని కలలో కూడా అనుకోలేదు ఇందుకు నాకు ఇల్లు మంజూరు చేసిన శాసనసభ్యులు ఆది శ్రీనన్న గారికి , కాంగ్రెస్ ప్రభుత్వం కి మరియు గ్రామ కాంగ్రెస్ నాయకులకు ఋణపడి ఉంటామని తెలిపారు ఈ కార్యక్రమలో కొండాపూర్ గ్రామపంచాయతీ సెక్రటరీ ఎస్ డి ఇసాక్ కొండాపూర్ గ్రామ శాఖ కాంగ్రెస్ అధ్యక్షుడు ముస్కెం జలంధర్ గౌడ్ పార్టీ ఇందిరమ్మ కమిటీ చైర్మన్ ఎదులపురం వేణు కాంగ్రెస్ నాయకులు దప్పు ప్రేమ్ సాగర్



జిల్లా రమేష్ కారోబర్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాకు ఒక్క స్పెషల్ ఆఫీసర్ ని నియమించిలి గత మూడు రోజుల క్రితం భారీ వర్షాలకు నష్టపోయిన నిరుపేద రైతులకు. కార్మికులకు. నిరుపేద ప్రజలకు నష్టపరిహారం అందించాలి

– రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (ఆర్ పి ఐ) రాష్ట్ర అధ్యక్షుడు కుతాడి శివరాజ్ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు

మేకార్తి దినపత్రిక నవంబర్ 01 ప్రతినిధి

రాష్ట్రంలో మూడు రోజుల క్రితం కురిసిన వర్షానికి రైతులు, కార్మికులు,నిరుపేద ప్రజలు నష్టపోయారు. ఇబ్బందులకు గురయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం గౌరవ ముఖ్య మంత్రివర్యులు రేవంత్ రెడ్డి స్వయంగా పరిశీలించి నష్టపరిహారం ఇస్తానన్న అన్నారు. చాలా సంతోషం. కానీ కార్మికులు. నిరుపేద ప్రజలకు కూడా ఆర్థిక సహాయం ఇస్తే చాలా బాగుంటుందిని. కార్మికులు. నిరుపేద ప్రజలు కూడా సంతోషిస్తారని ఈ విషయాన్ని మీ ముందు తెలియపరుస్తున్నాము.రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (ఆర్ పి )నిరుపేదల గురించి. కార్మికుల గురించి మరియు నిరుద్యోగుల గురించి నిరంతరం పోరాటం చేస్తుంది. వారి సమస్యలను రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తుందని రాష్ట్ర అధ్యక్షుడు కుతాడి శివరాజ్ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి జిల్లాకు ఒక స్పెషల్ ఆఫీసర్ నియమించిలి రైతులు. కార్మికులు. నిరుపేద ప్రజలు. నష్టపోయిన ఆర్థిక నష్టాన్ని అంచనా వేయడానికి లిస్పెషల్ ఆఫీసర్ తో విచారణ చేపట్టాలని రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (ఆర్.పి.ఐ) తమరికి విజ్ఞప్తి చేస్తుంది ప్రజాపాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం నడుస్తున్నందున ప్రజలకు అందరికీ అందుబాటులో ఉండాలని స్పెషల్ ఆఫీసర్ అండ్ జిల్లా కలెక్టర్ అందరికీ ఆదేశాలు ఇవ్వాలని ముఖ్య మంత్రివర్యులు రేవంత్ రెడ్డి గారికి




విజ్ఞప్తి చేస్తున్నాను.ఇట్లు కుతాడి శివరాజ్ రాష్ట్ర అధ్యక్షులు రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (ఆర్ పి ఐ )తెలంగాణ రాష్ట్రం.

# మున్నూరు కాపు ఆత్మీయ సమ్మేళనం విజయవంతం చేయండి

**- రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**



**మేకార్తి దినపత్రిక నవంబర్ 01 ప్రతినిధి**
హైదరాబాద్ లోని ఎర్రగడ్డ డివిజన్ మూసాపేట్ పరిధిలోని మెజిస్టిక్ గార్డెన్స్ లో ఆదివారం నిర్వహించే మున్నూరుకాపు కాపుల ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పిలుపునిచ్చారు శనివారం షేక్పేట్ లో మున్నూరుకాపులతో సమావేశం నిర్వహించి వారు మాట్లాడుతూ ఆదివారం జరిగే మున్నూరుకాపుల ఆత్మీయ సమ్మేళనం విజయంతం చేయాలని పిలుపునిచ్చారు.

# వేములవాడ ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రి వైద్యులు, సిబ్బందికి అభినందనలు

**- 14 నెలల్లో 1200 డెలివరీలు**
**- వీటిలో సహజ కాన్పులు 349**
**- గత నెల అక్టోబర్లో 105 డెలివరీలు**
**- వేములవాడ ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ పెంచలయ్య**

**మేకార్తి దినపత్రిక నవంబర్ 0 1 వేములవాడ**
వేములవాడ ప్రభుత్వ ప్రాంతీయ వైద్యశాలలో ఉత్తమ వైద్య సేవలు అందిస్తున్న వైద్యులు, సిబ్బందిని సూపరింటెండెంట్ డాక్టర్ పెంచలయ్య అభినందించారు. ఈ సందర్భంగా డాక్టర్ పెంచలయ్య మాట్లాడారు. దవాఖానలో గత నెల అక్టోబర్లో 105 కాన్పులు జరిగాయని, గత ఏడాది ఆగస్టు నుంచి ఇప్పటివరకు 1200 కాన్పులు జరగగా, అందులో 349 సాధారణ కాన్పులు ఉన్నాయని వెల్లడించారు. గైనకాలజిస్ట్ డాక్టర్లు, మత్తు వైద్యులను, కాన్పుల వార్డు సిబ్బందిని, పిల్లల వైద్యులను సన్మానించి అభినందనలు తెలిపారు. వైద్యులు లేని సమయంలో గైనిక్ వైద్యులను కేటాయించి సహకరించిన జిల్లా కలెక్టర్ గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఆసుపత్రి



అభివృద్ధికి సహకరిస్తున్న కమిటీ చైర్మన్ ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే శ్రీ ఆది శ్రీనివాస్, ఆసుపత్రి కి అవసరం అయిన దాదాపు కోటి ఎనభై లక్షల రూపాయలు విలువ చేసే పరికరాలు అందజేసిన కేంద్ర మంత్రి శ్రీ బండి సంజయ్ గారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. దవాఖానలో అందిస్తున్న వైద్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూపరింటెండెంట్ డాక్టర్ పెంచలయ్య పిలుపు ఇచ్చారు.

# సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం





**- చేసిన బిజెపి శ్రేణులు**

నిన్న రేవంత్ రెడ్డి భారత ఆర్మీ మీద చేసిన అనుచిత వాక్యాలను కండిస్తూ భారతీయ జనతా పార్టీ ముస్తాబాద్ మండల కేంద్రంలో మండల అధ్యక్షులు సొల్ల క్రాంతి కుమార్ ఆధ్వర్యం లో %జవీ% రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మ దగ్ధం చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో జిల్లా కౌన్సిల్ మెంబర్ గౌడ్, మండల ఉపాధ్యక్షులు గుండవేని తిరుపతి, చీకోటి మహేష్, వరి వెంకటేష్, కస్తూరి కార్తీక్ రెడ్డి, చిట్నేని శ్రీనివాసరావు, మీసా శంకర్,గూడ బాల్రెడ్డి, నర్రా ప్రశాంత్ రెడ్డి, ధీటి సత్తయ్య, హరీష్ కట్ల అజయ్, తదితర బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# రివిజన్ ప్రక్రియను సమర్ధవంతంగా చేపట్టాలి

**- రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి**
**- హాజరైన ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**మేకార్తి దినపత్రిక నవంబర్ 01 సిరిసిల్ల ప్రతినిధి**
స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియను సమర్థవంతంగా చేపట్టాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి ఆదేశించారు. శనివారం హైదరాబాద్ నుండి రాష్ట్ర అదనపు ముఖ్య ఎన్నికల అధికారి లోకేష్ కుమార్, ఇతర అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు- ఎన్నికల అధికారులు, ఈ ఆర్



ఓ లతో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పురోగతిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి మాట్లాడుతూ, మొదట కేటగిరి %ూ% జాబితాను బి ఎల్ ఓ యాప్ ద్వారా నిర్ధారించుకోవడం జరుగుతుందని, ఇప్పటి వరకు రాష్ట్ర వ్యాప్తంగా 63 లక్షల ఓటర్లను నిర్ధారించడం జరిగిందని, మిగిలిన 12 లక్షల ఓటర్ల నిర్ధారణ త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. కేటగిరి %జ%, కేటగిరి %ణ% లలోని ఓటర్లను కేటగిరి %ూ%కు మ్యాపింగ్ చేసే ప్రక్రియను మెరుగుపరచాలని తెలిపారు. జిల్లా ఎన్నికల అధికారి, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ, బి ఎల్ ఓ లు, బి ఎల్ ఓ సూపర్ వైజర్ల ద్వారా ప్రక్రియను ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా త్వరగా పూర్తి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ గడ్డం నగేష్, సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవోలు వెంకటేశ్వర్లు, రాధాభాయ్, సిరిసిల్ల, వేములవాడ తహసీల్దార్లు మహేష్ కుమార్, విజయ్ ప్రకాశ్ రావు, కలెక్టరేట్ పర్యవేక్షకులు ప్రవీణ్, ఎలక్షన్ సెక్షన్ అధికారి రెహమాన్ తదితరులు పాల్గొన్నారు.

# పార్టీలకంటే మాకు దేశమే ముఖ్యం.

**- బిజెపి మండలఅధ్యక్షుడు క్రాంతి కుమార్.**
**- ముస్తాబాద్ లో సీఎం దిష్టిబొమ్మ దహనం.**

**మేకార్తి దినపత్రిక నవంబర్ 01 ముస్తాబాద్**
రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షుడు క్రాంతి కుమార్ ఆధ్వర్యంలో బిజెపి శ్రేణులతో కలిసి నిరసన కార్యక్రమం చేపట్టి ముఖ్యమంత్రి దిష్టిబొమ్మ దహనం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన స్థాయిని మరిచి భారత్ ఆర్మీ పై పాకిస్తాన్ ను ఉద్దేశించి చేసిన అనుచిత వ్యాఖ్యలు చేయడం సరైంది కాదని కాదని చేయడం సరైంది కాదని ముస్లిం ఓట్ల కోసం పరాయి దేశాన్ని పొగడడం పట్ల సీఎం డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా క్రాంతి మాట్లాడుతూ రాజ్యాంగబద్ధంగా ప్రజాక్షేత్రంలో ఓట్లు అడగడం అందరి హక్కు కానీ అధికార దాహంతో ఎలాగైనా గెలవాలనే ఆలోచన మంచిది కాదన్నారు. ఈ ఎన్నికలో గెలవడానికి ముస్లింల ఓట్ల కోసం పరాయి దేశం ముందు మా దేశాన్ని విమర్శిస్తే సహించేది లేదన్నారు. ముఖ్యమంత్రి తన స్థాయిని మరిచి మాట్లాడడం సబబు కాదని తన వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలని హెచ్చరిస్తూ దిష్టిబొమ్మ దహనం చేశామని



పేర్కొన్నారు. రాజకీయ పార్టీలకంటే మాకు దేశమే ముఖ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ అంజా గౌడ్, మండల ఉపాధ్యక్షుడు తిరుపతి, చీకోటి మహేష్, వరి వెంకటేష్, కస్తూరి కార్తీక్ రెడ్డి, చిట్నేని శ్రీనివాసరావు, మీస శంకర్,గూడ బాల్రెడ్డి, నర్రా ప్రశాంత్ రెడ్డి, ధీటి సత్తయ్య, హరీష్ కట్ల అజయ్, తదితర బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# నవీన్ యాదవ్ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

**- రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**
**- నియోజకవర్గ నాయకులతో రాష్ట్ర ప్రభుత్వ విప్**



**మేకార్తి దినపత్రిక నవంబర్ 01 జూబ్లీహిల్స్**
జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని వేములవాడ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులకు రాష్ట్ర ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ సూచించారు
శనివారం ఎర్రగడ్డ డివిజన్ లో వేములవాడ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులతో సమావేశం నిర్వహించారు తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ఎర్రగడ్డ డివిజన్ లో ప్రతి గడపకు చేరవేయలని సూచించారు

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శ్రమదానం ప్రోగ్రాం

**మేకార్తి దినపత్రిక నవంబర్ 01 గంభీరావుపేట రిపోర్టర్ బోయ లక్ష్మణ్**
గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శ్రమదానం కార్యక్రమ%శీ% ను కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రభాకర్ అధ్యక్షతన ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ పాక. ధర్మపురి ఆధ్వర్యంలో నిర్వహించారు కళాశాల బొటానికల్ గార్డెన్ లో ఉన్న పిచ్చి మొక్కలను తొలగించి



గడ్డిని పారాలతో చెక్కి శుభ్రపరచారు కళాశాల ఆవరణ ను పరిశుభ్రంగా ఉంచుకొనుట మన యొక్క బాధ్యత అని ఈ సందర్భంగా ఇన్చార్జి ప్రిన్సిపల్ తెలియజేశారు ఇట్టి కార్యక్రమంలో ఐ క్యూ ఏ సి కోఆర్డినేటర్ ఆంజనేయులు, డబ్ల్యూ ఈ సి కోఆర్డినేటర్ వి వాణి టాస్క్ కోఆర్డినేటర్ జే శ్రావణ్ కుమార్, అధ్యాపకులు ఆదివిష్ణు, మనోహర్, కృష్ణ ప్రసాద్, మహేష్, జగన్నాథం,దీపిక, రమ్య, రవీందర్ అధ్యాపకేతర బృందం ఆసిఫా, రజియా, జ్యోతి,రవి విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శ్రమదానం

**మేకార్తి దినపత్రిక నవంబర్ 01 గంభీరావుపేట మండల రిపోర్టర్ బోయ లక్ష్మణ్**



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శ్రమదానం కార్యక్రమ%శీ% ను కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రభాకర్ అధ్యక్షతన ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి పాక ధర్మపురి ఆధ్వర్యంలో నిర్వహించారు కళాశాల బొటానికల్ గార్డెన్ లో ఉన్న పిచ్చి మొక్కలను తొలగించి గడ్డిని తీసివేసి శుభ్రపరచారు కళాశాల ఆవరణ ను పరిశుభ్రంగా ఉంచుకొనుట మన యొక్క బాధ్యత అని ఈ సందర్భంగా ఇన్చార్జి ప్రిన్సిపల్ తెలిపారు ఇట్టి కార్యక్రమంలో ఐక్యుఏసి కోఆర్డినేటర్ ఆంజనేయులు, డబ్ల్యూఈసి కోఆర్డినేటర్ వి వాణి టాస్క్ కోఆర్డినేటర్ జే శ్రావణ్ కుమార్, అధ్యాపకులు ఆదివిష్ణు, మనోహర్, కృష్ణ ప్రసాద్, మహేష్, జగన్నాథం,దీపిక, రమ్య, రవీందర్ అధ్యాపకేతర బృందం ఆసిఫా, రజియా, జ్యోతి,రవి విద్యార్థులు పాల్గొన్నారు.

# 50 కేజీల బియ్యం అందజేత

**మేకార్తీ దినపత్రిక నవంబర్ 1 సిద్దిపేట జిల్లా**
చేర్యాల12వార్డ్ పట్టణానికి చెందిన పరంకుశం చంద్రమ్మ మరణించినందున వారి కుటుంబానికి అండగా ఉంటానని మండల మాజీ కోఆప్షన్ మే%శీ%బర్ ఎండి ఖాజా 50కేజీల బియ్యం



ఇచ్చి మీ కుటుంబ నికి అండగా ఉంటానని భరోసా ఇచ్చాడు. ఈ కార్యక్రమం లో మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కాటం మల్లేశం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఒగ్గు మల్లేశం తాటిపాముల పరశురాములు మాచర్ల వెంకటేశం పరంకుశం మురళి మల్లేశం మాచర్ల బాబు పరంకుశం వెంకటేష్ నాగిళ్ల గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# పేదింటి కూతురు పెళ్లికి ఆర్థిక సహాయం

**- బి ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బొంగు రాజేందర్ రెడ్డి**

**మేకార్తీ దినపత్రిక నవంబర్ 1**
**సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల నవజీవన్.**
చేర్యాల మండలం ఆకునూరు గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన మంగలి తిరుపతి రమ దంపతుల కూతురు వివాహానికి ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నాయి అని సమాచారం తెలుసుకొని వారి ఇంటికి వెళ్లి తన వంతు సాయంగా 5000 రూపాయలు అందించిన బి.ఆర్.ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బొంగు రాజేందర్ రెడ్డి ఈ కార్యక్రమంలో ఆకునూరు గ్రామానికి చెందిన పెద్దలు మరియు యువకులు బి ఆర్ ఆర్ ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.



# అభివృద్ధి పనుల్లో వేగం పెంచండి..

**- మిషన్ భగీరథ మంచినీటి పంపిణీ వ్యవస్థలో ఆటంకాలు తొలగించండి.**
**- త్వరలో తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన..**
**- పటాన్చెరు, గుమ్మడిదల మండలాల పరిధిలోని గ్రామపంచాయతీలలో నూతన అభివృద్ధి పనులకు ప్రణాళిక..**
**- సమీక్షా సమావేశంలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి.**
**- పటాన్చెరు నియోజకవర్గ పరిధిలో చేపడుతున్న అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలని.. నిర్దేశించిన గడువులోగా పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అధికారులను ఆదేశించారు..**
**- బుధవారం పటాన్చెరు డివిజన్ పరిధిలోని క్యాంపు కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో పలు అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు.**

మేకార్తీ దినపత్రిక

పటాన్చెరు డివిజన్ పరిధిలోని సాకి చెరువు, బండ్లగూడ పరిధిలోని దోషం చెరువులలోకి మురుగనీరు చేరకుండా చేపడుతున్న ప్రత్యేక పైప్ లైన్ పనుల పురోగతిపై చర్చించారు. క్షేత్రస్థాయిలో పైపులైన్ నిర్మాణ పనులు నెమ్మదిగా కొనసాగుతున్నాయని.. త్వరితగతిన పూర్తిచేసేలా సంబంధిత కాంట్రాక్ట్ ఏజెన్సీలను ఆదేశించాలని జిహెచ్ఎంసి ఇరిగేషన్ విభాగం ఈఈ మల్లేష్ ను ఆదేశించారు. పటాన్చెరు సాకి చెరువు, రామచంద్రాపురం రాయసముద్రం చెరువుల సుందరీకరణ పనుల్లో వేగం పెంచాలని ఆదేశించారు. నిధుల అంశంలో ఇబ్బందులు తలెత్తితే తన దృష్టికి తీసుకొని రావాలని.. ఉన్నతాధికారులతో చర్చించి నిధులు మంజూరు చేయిస్తానని అధికారులకు సూచించారు. తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని పోచారం రెవిన్యూ పరిధిలో పాలిటెక్నిక్ కళాశాల, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ భవనాలకు త్వరలోనే భూమి కేటాయిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయబోతుందని తెలిపారు. భవనాల నిర్మాణాలకు సైతం నిధులు కొరత లేకుండా చూస్తున్నామని తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని వివిధ గ్రామాలు, మున్సిపాలిటీల పరిధిలో మిషన్ భగీరథ ద్వారా అందిస్తున్న మంచినీటి పంపిణీ అంశంలో ఇబ్బందులు తలెత్తుతున్నాయని.. ప్రజల నుండి ఫిర్యాదులు అందుతున్నాయని సంబంధిత అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. జాతీయ రహదారి విభాగం అధికారులతో సమన్వయం చేసుకుంటూ మంచినీటి పంపిణీ అంశంలో ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని మిషన్ భగీరథ ఎస్ ఈ రఘువీర్ ను ఆదేశించారు. పరిశ్రమలకు మంచినీరు అందించడం ఎంత ముఖ్యమో.. ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా మంచినీటి అందించడం అంతకంటే ప్రాధాన్యత అంశమని తెలిపారు. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా ఏర్పాటు అవుతున్న కాలనీలకు సైతం మంచినీటిని అందించేలా ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. మంచినీటి పంపిణీ అంశంలో అలసత్వం వహిస్తే తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని అధికారులను హెచ్చరించారు. వచ్చేనెల 10వ తేదీ లోపు పంపిణీ అంశంలో గల ఇబ్బందులు పూర్తిస్థాయిలో తొలగిస్తామని సంబంధిత అధికారులు ఎమ్మెల్యే జిఎంఆర్ కు తెలిపారు. డిసెంబర్ నెల నుండి సింగూర్ డ్యాం మరమ్మత్తులు చేపడుతున్న సందర్భంగా సంవత్సరం పాటు మంచినీటి పంపిణీ ఆపివేయడం జరుగుతుందని సంబంధిత అధికారులు ఎమ్మెల్యే జిఎంఆర్ దృష్టికి తీసుకెళ్లారు. సింగూరు ద్వారా పంపిణీ జరుగుతున్న గ్రామాలు, పట్టణాలు, డివిజన్ల పరిధిలో మంచినీటి ఇబ్బందులు తలెత్తకుండా కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా అందించేందుకు చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. త్వరలోనే సంబంధిత ఉన్నత అధికారులు, ప్రజా ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. పటాన్చెరు మండల పరిధిలోని భానూరు, క్యాసారం, నందిగామ, గుమ్మడిదల మండల పరిధిలోని అనంతారం, కానుకుంట, కొత్తపల్లి, మంబాపూర్, నాగిరెడ్డిగూడెం, నల్లవల్లి, రామిరెడ్డి బావి, వీరారెడ్డిపల్లి, తదితర గ్రామాల పరిధిలో చేపడుతున్న అభివృద్ధి పనులను సంబంధిత ఎంపీడీవోలు, కార్యదర్శులతో చర్చించారు. గ్రామ పంచాయతీల పరిధిలో నిధులు కొరత మూలంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని సంబంధిత కార్యదర్శులు ఎమ్మెల్యే జిఎంఆర్ దృష్టికి తీసుకెళ్లారు. ప్రభుత్వం అందించే నిధులతోపాటు సి ఎస్ ఆర్ నిధులను అభివృద్ధి పనులకు కేటాయించనున్నట్లు



తెలిపారు. ఎస్సీ సబ్ ప్లాన్ ద్వారా మంజూరైన నిధులను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేయాలని కోరారు. గుమ్మడిదల నుండి కానుకుంట మీదుగా నూతనకల్ వరకు రహదారి నిర్మాణ పనులను అతి త్వరలో ప్రారంభిస్తామని తెలిపారు. నూతన అభివృద్ధి పనులకు సంబంధించి పూర్తిస్థాయి నివేదికలు సిద్ధం చేయాలని.. ప్రభుత్వంతో చర్చించి నిధులు కేటాయిస్తానని తెలిపారు. తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని కర్దనూరు, ఘనాపూర్, వెలిమెల, కొల్లూరు, తెల్లాపూర్, ఉస్మాన్ నగర్ పరిధిలో 6 కోట్ల 80 లక్ష%ొ%రూపాయలతో చేపట్టబోయే అభివృద్ధి పనులకు వచ్చే వారంలో శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. మున్సిపాలిటీల పరిధిలో విలీనమైన గ్రామాలలో ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు. అభివృద్ధి పనుల్లో లసత్వం వహించవద్దని.. నిర్దేశించిన గడువులోగా పనులు పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అమీన్పూర్ మాజీ జడ్పిటిసి సుధాకర్ రెడ్డి, అమీన్పూర్ మాజీ ఎంపీపీ దేవానందం, పటాన్చెరు ఎమ్మార్వో రంగారావు, పటాన్చెరు ఎంపీడీవో యాదగిరి, గుమ్మడిదల ఎంపీడీవో ఉమాదేవి, తెల్లాపూర్ మున్సిపల్ కమిషనర్ అజయ్ రెడ్డి, మిషన్ భగీరథ ఈఈ విజయ లక్ష్మి, డీఈలు హరీష్, శ్రీనివాస్, ఏఈ మౌనిక, గ్రామపంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## ఘనంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డా సిద్దం.ఉజ్వల్ రెడ్డి జన్మదిన వేడుకలు

మేకార్తీ దినపత్రిక



జహీరాబాద్ : కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డా??సిద్దం.ఉజ్వల్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షుడు పట్లోళ్ళ.నాగిరెడ్డి ఆధ్వర్యంలో గురువారం జహీరాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు,ప్రజలకు పండ్లు, బ్రెడ్ పాకెట్ లు పంపిణీ చేశారు.వారు మాట్లాడుతూ డా??సిద్దం.ఉజ్వల్ రెడ్డి ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని,నిరంతరం ప్రజా జీవితంలో ఉండాలని వారు అన్నారు.ఈకార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు రాజశేఖర్,సీనియర్ నాయకులు జాఫర్,మోతిరాం నాయక్,జహంగీర్,రాములు నేత,యూనూస్ మరియు జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు నరేష్ బబ్లూ,జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జగదీశ్వర్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ ఆయా మండలాల అధ్యక్షులు జి.కిరణ్ కుమార్ గౌడ్,సునీల్,సుభాష్ యాదవ్,రాఘవేందర్ మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నల్లా.ప్రతాప్ రెడ్డి,రాజు నాయక్,మల్లికార్జున్,జహీర్ అరబ్బీ,అక్రమ్,అయ్యూబ్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు,యూత్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి వేడుకలలో పాల్గొన్న మాదిరి ప్రిథ్వీరాజ్

మేకార్తీ దినపత్రిక



పటాన్చెరు పట్టణంలోని ట్రయాంగిల్ సర్కిల్ వద్ద, యువజన వికాస్ సమితి అధ్యక్షుడు శ్రీ విజయ్ గారి ఆధ్వర్యంలో భారత ఐక్యతకు ప్రతీకగా నిలిచిన దేశ ఐక్యదారుడైన ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ గారి 150వ జయంతి వేడుకలలో ముఖ్యఅతిథిగా హాజరైన మాదిరి పృథ్వీరాజ్ . సర్దార్ వల్లభాయ్ పటేల్ గారి విగ్రహానికి పూలమాల అర్పించి, ఆయన దేశ నిర్మాణంలో చేసిన విశిష్ట సేవలను స్మరించారు. దేశ ఐక్యతకు స్ఫూర్తినిచ్చిన సర్దార్ వల్లభాయ్ పటేల్ గారి ఆత్మస్ఫూర్తి ప్రతి భారతీయునిలో చిరస్మరణీయంగా నిలిచిపోవాలి అని ప్రిథ్వీరాజ్ . ఆకాంక్షించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ గారు, రుద్రారం శంకర్ గారు, విజయ్ ., జేఏసీ చైర్మన్ అశోక్ .బిఎస్పి శంకర్ . అంజి బాబు ., %వీణ=% యువసేన సభ్యులు మరియు యువజన వికాస సమితి సభ్యులు పాల్గొన్నారు.

## విజిలెన్స్ దాడుల పేరిట కళాశాల యాజమాన్యాలను భయపడితే చూస్తూ ఊరుకోం

**- బి ఆర్ ఎస్ వి జిల్లా కోఆర్డినేటర్ రాజేందర్ నాయక్..**

మేకార్తీ దినపత్రిక

సంగారెడ్డి లోని స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన పత్రిక సమావేశంలో బి ఆర్ ఎస్ వి జిల్లా కోఆర్డినేటర్ రాజేందర్ నాయక్ మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ రియంబర్స్మెంట్ డబ్బులను విడుదల చేయకుండా బడుగు బలహీన వర్గాల విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరిస్తా ఉన్నాం. బకాయిలను విడుదల చేయకుండా యాజమాన్యాలను భయపెట్టాలని ధోరణితో కళాశాలల పైన విజిలెన్స్ దాడులు చేయించాలని అట్టి దాడులతో బకాయిలను ఎగ్గొట్టాలని చూసే ఈ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అట్టి ఆలోచనను విరమించుకోవాలని హెచ్చరిస్తావున్నాం. పెండింగ్లో ఉన్న బకాయిలను బేసరుతగా విడుదల చేసి తదనంతరం విజిలెన్స్ దాడులు చేస్తే మాకు ఎటువంటి అభ్యంతరం లేదని అలా కాదని యాజమాన్యాలను భయపెట్టాలనే ధోరణితో బకాయిలను ఎగ్గొట్టాలని ఆలోచనలతో ఈ విజిలెన్స్ దాడులను చేయిస్తే కచ్చితంగా అడ్డుకొని తీరుతామని హెచ్చరించారు.. విద్యాశాఖ పై ఇప్పటివరకు ఒక్కసారి కూడా సమీక్ష చేయని ఈ రాష్ట్ర విద్యా శాఖ మంత్రి అయినటువంటి రేవంత్ రెడ్డి గారికి విద్యార్థుల పట్ల ఎలాంటి చిత్తశుద్ధి ఉందో అర్థమవుతుందని, మంత్రుల మధ్య అయ్యే కొట్లాటలో మధ్యవర్తిగా



ఉండి సయోధ్య కుదురుచే నువ్వు కళాశాల యాజమాన్యాలు ప్రభుత్వంతో జరిపే చర్యల్లో ఒక్కసారి కూడా విద్యాశాఖ మంత్రిగా యాజమాన్యాలను ముంగట కూచోపెట్టుకొని చర్చలు చేసిన సందర్భం లేదు, కానీ విజిలెన్స్ దాడులు కళాశాల పైన చేయాలనే ధోరణి మాత్రం అవలంబిస్తున్నారు . ఇది మీకు శాస్తి కాదు.వెంటనే విజిలెన్స్ దాడులను ఆపి పెండింగ్లో ఉన్న బకాయిలను విడుదల చేసి విద్యార్థుల జీవితాలను ఆదుకొని యాజమాన్యాలుకు సహకరించాలని, తర్వాత విజిలెన్స్ దాడులు చేయించుకోవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ వి సంగారెడ్డి పట్టణ నాయకులు అఖిల్, అశోక్, రాజు నాయక్, మోను సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగి ఉద్యోగ జీవితంలో పదవి విరమణ అనేది సహజం..

**- పదవి విరమణ పొందుతున్న ఎస్ఐ.వెంకట్ రెడ్డికి ఘనంగా వీడ్కోలు పలికిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్**

మేకార్తీ దినపత్రిక

వెంకట్ రెడ్డి ఎస్ఐ పదవి విరమణ సందర్భంగా జిల్లా పోలీసు కార్యాలయంలో ఏర్పాటు చేసిన వీడ్కోలు సమావేశంలో జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. వెంకట్ రెడ్డి ఎస్ఐ - 1984 లో పోలీస్ కానిస్టేబుల్స్ గా జిల్లా పోలీసు శాఖలో నియామకమై గడిచిన 42 సంవత్సరాలుగా ఉమ్మడి మెదక్ జిల్లాలో వివిధ పోలీసు స్టేషన్ లలో సాధారణ విధులను నిర్వహిస్తూ, నక్సల్స్




ప్రభావిత ప్రాంతాలలో సైతం సమర్ధవంతంగా విధులను నిర్వహించడం జరిగిందని, తనకు కేటాయించిన విధులను సక్రమంగా నిర్వహిస్తూ సర్వీస్ మొత్తంలో ఏ చిన్న రిమార్క్ లేకుండా అంచలంచాలుగా పదోన్నతులు పొందుతూ.. సబ్-ఇన్స్పెక్టర్స్ గా పదోన్నతి పొందారు అన్నారు.

వెంకట్ రెడ్డి పోలీసు శాఖకు అందించిన సేవలు మారువలేనివని వారి సేవలను కొనియాడారు. రిటైర్మెంట్ అనంతరం పోలీసు శాఖ నుండి రావలసిన అన్నిరకాల రిటైర్మెంట్ బెన్ఫిట్స్ సకాలంలో అందేవిధంగా చూస్తామని, రిటైర్మెంట్ అనంతరం కూడా ఆ భగవంతుడు ఆయురారోగ్యాలు ఇవ్వాలని, మిగిలిన శేష జీవితం అతని కుటుంబంతో సంతోషంగా గడపాలని కోరుకుంటున్నాను అన్నారు. పోలీస్ శాఖ తరపున అతనికి, అతని కుటుంబాలకు ఎల్లవేళలా సహాయ, సహకారం అందింస్తామన్నారు.

ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ రఘునందన్ రావ్, అడ్మినిస్ట్రేటివ్ అధికారి ఇ.కళ్యాణి, ఆఫీస్ ఇన్స్పెక్టర్స్ కిరణ్ కుమార్, నాగేశ్వర్ రావ్, సదా నాగరాజు, ప్రవీణ్ రెడ్డి, ఆర్.ఐ. రామారావ్, డానియెల్, మరియు రిటైర్డ్ అవుతున్న వెంకట్ రెడ్డి ఎస్ఐ కుటుంబసభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రన్ ఫర్ యూనిటి లో పాల్గొన్న సీఐ

మేకార్తీ దినపత్రిక

భారతీయ స్వాతంత్ర్య సమరయోధుడు, రాజనీతిజ్ఞుడు, భారతదేశ మొదటి ఉప ప్రధానమంత్రి మరియు హోం మంత్రి. ఆయన “భారతదేశపు ఉక్కు మనిషి” సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 వ జయంతి రాష్ట్రీయ ఏక్త దివాస్ సందర్భంగా ఝూర సంఘం మండల పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో రన్ ఫర్ యూనిటి సందర్భంగా మండల కేంద్రం పోలీస్ స్టేషన్ నుండి కుప్పనగర్ వైపు 2కె రన్ యూనిటీ నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో సిఐ సైదా నాయక్. ఎస్సై క్రాంతి పటేల్. మరియు.పోలీస్ సిబ్బంది తో కలిసి భారీ ర్యాలీని నిర్వహించడం జరిగింది. ఈ ప్రోగ్రాంలోవిద్యార్థులు విద్యార్థినిలు . భారీగా తరలివచ్చి రన్వే ప్రోగ్రాంను. పోలీస్ సిబ్బంది. విద్యార్థిని విద్యార్థులు.తదితరులు భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు



